




ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
19-6-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 09
సంచిక: 281

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఉర్దూ అకాడమీ గోల్డెన్ జూబ్లీ వేడుకల సందర్భంగా ముషాయిరా
- వేగంగా రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణం
- కొత్త స్మశాన వాటికల స్థల సేకరణపై కలెక్టర్లకు ఉత్తర్వులు
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి
- సమావేశానికి హాజరైన మంత్రి హజారుద్దీన్ కార్పొరేషన్ చైర్మన్లు



**హైదరాబాద్, ప్రభాత సూర్య :** రాష్ట్రంలోని మైనార్టీల సామాజిక, ఆర్థిక, విద్యాభివృద్ధికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందుకోసం బడ్జె ట్‌లో భారీగా నిధులను కేటాయించామని, వాటికి సంబంధించిన అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన వేగవంతం చేస్తున్నామని ఆయన వెల్లడించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మైనార్టీల సంక్షేమం, వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శనివారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు.

2లో

# వానాకాలం సాగుకు రైతులకు అండగా ప్రభుత్వం

## 30న రైతు భరోసా నిధులు విడుదల

- మధిర వేదికగా సిఎం రేవంత్ చేతుల మీదుగా అందచేత
- ఏడు రకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం
- ధ ఆన్యం కొనుగోళ్లలో కేంద్రం తీరుపై ఆగ్రహం
- కేబినేట్ భేటీలో పలు అంశాలపై చర్చ
- వివరాలు వెల్లడించిన మంత్రి ఉత్తమ్ కుమార్

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** ఈనెల 30వ తేదీన రైతు భరోసా నిధులు విడుదల చేయాలని తెలంగాణ



2లో



# ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

11శాతం ఫిట్‌మెంట్ అమలుకు నిర్ణయం

జూలై 1 నుంచే అమలు చేస్తామన్న మంత్రి పొన్నం

## యూరియా యాప్ తొలగించాల్సిందే

బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన

ప్రభుత్వ తీరుపై మండిపడ్డ వేముల ప్రశాంత్ రెడ్డి




2లో

## నెత్తురోడిన రాష్ట్ర రహదారులు

- వేర్వేరు ప్రమాదాల్లో 8మంది మృతి
- మేడ్చెల్ వద్ద ప్రమాదంలో ముగ్గురు మృతి
- వరంగల్ రహదారి ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం




**హైదరాబాద్, ప్రభాత సూర్య :** రాష్ట్రంలోని రహదారులు నెత్తురోడాయి. వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఎనిమిది మంది మృతి చెందారు.

2లో

## హర్మూజ్ తెరుచుకున్నా ఇంధన ధరలు తగ్గవు

ఇప్పట్లో తగ్గించే ఉద్దేశ్యం లేదన్న కేంద్రం

న్యూఢిల్లీ,జూన్: అమెరికా- ఇరాన్ మధ్య కుదిరిన ఒప్పందంతో పశ్చిమాసియా సంక్షోభానికి తెరపడింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు దిగిరానున్నాయి. అయితే, ముడి చమురు ధరలు తగ్గినా.. భారత్‌లో వెంటనే ఇంధన ధరలను మాత్రం తగ్గించలేమని కేంద్రం తాజాగా



# అబద్దాలు చెప్పడం, మోసాలు చేయడం అలవాటే

## అభివృద్ధిని అడ్డుకోవడమే జగన్ పార్టీ పని

## మండిపడ్డ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**ఒంగోలు, ప్రభాత సూర్య :** మోసం చేయడం, అబద్దాలు చెప్పడం జగన్ రెడ్డి పార్టీకే సొంతమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ప్రకాశం జిల్లాలో గురువారం మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. 'నమ్మకం, అభివృద్ధి, సంక్షేమంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. ఇచ్చిన హామీలతోపాటు అభివృద్ధి చేసి చూపించడంతో కూటమిపై ప్రజల్లో నమ్మకం ఏర్పడింది. పెన్షన్ల కోసం రూ.33 వేల కోట్ల ఖర్చు పెడుతున్నాం. విద్య కోసం రూ.10 వేల కోట్లు వెచ్చిస్తున్నాం. ఇచ్చిన మాట ప్రకారం 16 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశాం' అని అన్నారు. వైసీపీకి ఒక్క ఓటు వేసిన పాపానికి ఆంధ్రప్రదేశ్ ఐదేళ్లు నాశనమైందనిఆవేదన వ్యక్తం చేశారు.

2లో



# ప్రైవేట్ స్కూల్ ఫీజులను డిస్‌ప్లే చేయాలి

- పబ్లిక్ డొమైన్‌లో తప్పనిసరి ప్రదర్శించాలి
- అనాథ పిల్లలకు కూడా తల్లికి వందనం అమలు
- విద్యాశ్శాఖ అధికారలుతో సమీక్షలో మంత్రి లోకేశ్



**అమరావతి, ప్రభాత సూర్య :** ప్రైవేట్, అన్ ఎయిడెడ్ స్కూళ్ల అనుమతుల్లో అనవసర నిబంధనలు తొలగించాలని విద్యా,ఐటి శాఖల మంత్రి నారా లోకేశ్ సూచించారు. ప్రైవేట్ స్కూళ్ల ఫీజులను బోర్డులపై, పబ్లిక్ డొమైన్‌లో తప్పనిసరిగా ప్రదర్శించాలని స్పష్టం చేశారు. అనాథ పిల్లలకు కూడా 'తల్లికి వందనం' పథకం ప్రయోజనాలు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. గార్డియన్లు లేని పిల్లలకు జిల్లా కలెక్టర్ ద్వారా నిధుల పంపిణీపై దృష్టి సారించాలన్నారు. అనాథ పిల్లల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేసే విధానంపై ఆలోచన చేయాలన్నారు. ఇకపోతూ పీఎంశ్రీ నిధుల వినియోగంలో దేశంలోనే నంబర్-1గా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పీఎంశ్రీ పథకంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపిన అధికారులకు అభినందనలు తెలియజేశారు. గురువారం విద్యాశాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 844 స్మార్ట్ కిచెన్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ వేగవంతం చేయాలన్నారు. మెగా పీటీఎం నాటికి విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీని

## రాయదుర్గం భూముల వేలంపై హైకోర్టు స్టే

అందులో 5 ఎకరాలు తమవేనంటూ ఎస్‌బిఐ పిటిషన్

కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు నోటీసులు

హైదరాబాద్: హైదరాబాద్ రాయదుర్గం భూముల వేలంపై తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. మూడు వారాల పాటు స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. మూడు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని ఈ సందర్భంగా ప్రతివాదులను న్యాయస్థానం ఆదేశించింది. రాయదుర్గంలోని

2లో

## కేసీఆర్ తిరిగి పార్టీలోకి ఆహ్వానిస్తే...

కవిత సమాధానం ఏమంటే?

- కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీతో రాజీపడే ప్రసక్తే లేదన్న కవిత
- బీఆర్ఎస్ ఒక ముగిసిన అధ్యాయమని, ఆ పుస్తకాన్ని తాను మూసేశానని వ్యాఖ్య
- తన కొత్త పార్టీ 'తెలంగాణ రక్షణ సేన'తోనే రాజకీయ ప్రయాణం కొనసాగిస్తానన్న కవిత

తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్ రావుతో గానీ, ఆ పార్టీతో గానీ తిరిగి కలిసే ప్రసక్తే లేదని టీఆర్ఎస్ అధ్యక్షురాలు

## కొత్త డార్క్ వెబ్‌గా టెలిగ్రామ్ యాప్

- నేరగాళ్లకు అడ్డాగా మారిన మెసేజింగ్ ప్లాట్‌ఫామ్
- కేంద్రప్రభుత్వం సంచలన ఆరోపణలు
- ఢిల్లీ హైకోర్టుకు నివేదిక సమర్పణ

2లో

**న్యూఢిల్లీ:** మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ టెలిగ్రామ్‌పై కేంద్రం సంచలన ఆరోపణలు చేసింది. ఈ యాప్‌ను 'కొత్త డార్క్ వెబ్'గా పేర్కొన్న కేంద్రం.. ఇది నేరగాళ్లకు అడ్డగా మారిందని ఆరోపించింది. సైబర్ నేరగాళ్లు, అతివాదులు, డ్రగ్ ముఠా సభ్యులు చట్టం నుంచి తప్పించుకునేందుకు ఈ యాప్ ను ఎక్కువగా వినియోగిస్తున్నారని దుయ్యబట్టింది. ఈ మేరకు దిల్లీ హైకోర్టుకు అఫిడవిట్ సమర్పించింది. నీట్ రీఎగ్జామ్ నేపథ్యంలో

# మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

(మొదటి పేజీ తరువాయి)

ఉర్దూ అకాడమీ స్వర్ణోత్సవాల సందర్భంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో ఉర్దూ సంస్కృతిని ప్రతిబింబించేలా పెద్ద ఎత్తున 'ముషాయిరా' (కవి సమ్మేళనాలు) నిర్వహించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఈ కార్యక్రమం నిర్వాహణకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలను అన్ని రకాల ఆధునిక హంగులు, వసతులతో నిర్మిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 20 రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయని, మరో 17 పాఠశాలలు నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు ఈ సందర్భంగా వివరించారు. దీనిపై భట్టి విక్రమార్క స్పందిస్తూ... అసంపూర్తిగా మిగిలిపోయిన మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల భవనాల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. పనులు ఎక్కడా ఆగకుండా ఒక నిర్ణీత టైమ్ క్యాలెండర్‌ను రూపొందించుకుని, దాని ప్రకారమే పనులు పూర్తయ్యేలా పర్యవేక్షణ చేయాలని, మిగిలిన 17 పాఠశాల భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మైనార్టీ యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించేందుకు మరియు వారిని ఆర్థికంగా నిలబెట్టడానికి రాజీవ్ యువ వికాసం' పథకం ద్వారా పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు చేయడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమం కొరకు ప్రత్యేకంగా రూ. 50 కోట్లు ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నిధులను క్రిస్టియన్ మైనార్టీ యువత స్వయం ఉపాధి రంగంలో రాణించడానికి తగిన ఆర్థిక ప్రోత్సాహం అందించడానికి కేటాయిస్తామన్నారు. మైనార్టీ సంస్థలకు సంబంధించిన విలువైన వక్ఫ్ మరియు ఇతర భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడేందుకు తగిన చట్టపరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే, మైనార్టీల స్మశాన వాటికల చుట్టూ ప్రహరీ గోడల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందుకోసం తక్షణమే ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న జిల్లా, డివిజన్ కేంద్రాల్లో స్మశాన వాటికల ఏర్పాటుకు అవసరమైన స్థలాలను సేకరించి కేటాయించాల్సిందిగా జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేయనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. హైదరాబాద్ నగరంలో జరగబోయే మొహర్రం వేడుకల సందర్భంగా, 9వ రోజున నిర్వహించే ప్రత్యేక కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ కోరగా.. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించి, తప్పకుండా హాజరవుతానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ప్లానింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ గౌరవ ఉప్పల్, ఫైనాన్స్ సెక్రటరీ సిక్తా పట్నాయక్, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా, మైనార్టీ ÷నాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కోత్వాల్ ఉన్నారు.

# నెత్తురోడిన రాష్ట్ర రహదారులు

హైదరాబాద్ - వరంగల్ జాతీయ రహదారిపై మినీ ట్రక్కును లారీ ఢీ కొట్టిన ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందారు. ఎస్సై బండి శ్రవణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. దేవరుప్పుల మండలంలో కిరాణా దుకాణం నిర్వహించే జాట్ రోహిత్, యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండ కొత్తపల్లికి చెందిన మధు.. టాటా ఏస్ మినీ ట్రక్కులో హైదరాబాద్ నుంచి కిరాణా సామగ్రి తీసుకొస్తుండగా.. తెల్లవారుజామున జనగామ జిల్లా లింగాలఘనపూర్ మండలం నెల్లుట్ల సమీపంలోకి రాగానే ట్రక్కు టైరు పంక్చర్ అయింది. అదే దారిలో వెళ్తున్న లారీని ఆపి జాకీ తీసుకున్నారు. లారీ క్లీనర్ రాజేందర్, ట్రక్కు డ్రైవర్ మధు, కిరాణా దుకాణ యజమాని రోహిత్.. పంక్చర్ అయిన టైరును మారుస్తున్న క్రమంలో వెనుక నుంచి మరో లారీ వేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ఇద్దరు జనగామ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ పరిధిలోని తుర్కపల్లి-మురహరిపల్లి మధ్య ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కరీంనగర్ నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న కారు అదుపుతప్పి డివైడర్‌పైకి దూసుకెళ్లింది. ఆ తర్వాత అతి వేగంతో ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సమాచారం అందిన వెంటనే మేడ్చల్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు ముమ్మరం చేశారు. కారులో నుంచి మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. ఈ ప్రమాదంతో హైవేపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. దీంతో పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు యత్నించారు. వికారాబాద్‌జిల్లా పరిగి మండలం చిగురాల్‌పల్లి వద్ద బైక్‌ను టిప్పర్ లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో మోమిన్‌కలాన్‌కు చెందిన జావీద్‌పాషా (30) అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా.. మరో ముగ్గురు గాయపడ్డారు. హైదరాబాద్ నుంచి జగిత్యాల వైపు వెళ్తున్న కారు, డీసీఎం వ్యాన్ సిరిసిల్ల బైపాస్‌పై ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న అభిషేక్ అక్కడికక్కడే మృతిచెందాడు. మరో ముగ్గురు గాయపడ్డారు. కారులో ప్రయాణిస్తున్న వారిది జగిత్యాలగా తెలుస్తోంది. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు.

## హర్మూజ్ తెరుచుకున్నా ఇంధన ధరలు తగ్గవు

స్పష్టం చేసింది. పెట్రోలియం, సహజ వాయువు, పర్యాటక శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపీ ఇటీవల ఇంధన ధరలు పెంచడంపై గురువారం మాట్లాడారు. లీటరుకు దాదాపు రూ.3.94 మాత్రమే పెంచామన్నారు. అయితే, అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినంత మాత్రాన.. ఆ పెంపును వెంటనే తగ్గించలేమన్నారు. హర్మూజ్ జలసంధి తెరుచుకున్నప్పటికీ.. ప్రస్తుతం అక్కడ నౌకల రాకపోకల రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. దీంతో తక్కువ ధరకు లభించే ముడి చమురు భారత్‌కు వచ్చేందుకు ఇంకా సమయం పడుతుందని తెలిపారు. ఇలా పలు అంశాల వల్ల ఇంధన ధరలను వెంటనే తగ్గించలేమని స్పష్టంచేశారు. ఇక, పశ్చిమాసియా యుద్ధం మొదలైనప్పటి నుంచి దేశంలోని చమురు కంపెనీలు తీవ్రంగా ప్రభావితమయ్యాయన్నారు. ఆ సమయంలో ఇంధన ధరలపై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించేందుకు ఏ రాష్ట్రం ముందుకు రాలేదన్నారు. దీంతో ఆ భారమంతా కేంద్రంపై పడిందన్నారు. దీని కారణంగా కేంద్రం రూ.12వేల కోట్ల మేర ఆదాయం కోల్పోయిందన్నారు.

## కొత్త డార్క్ వెబ్‌గా టెలిగ్రామ్ యాప్

(మొదటి పేజీ తరువాయి)

దేశంలో టెలిగ్రామ్ వినియోగంపై కేంద్రం ఇటీవల తాత్కాలిక నిషేధం విధించిన సంగతి తెలిసిందే. దీన్ని సవాల్ చేస్తూ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ దిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసు విచారణలో భాగంగా కేంద్రం గురువారం అఫిడవిట్ దాఖలు చేసింది. నీట్ యూజీ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా దుమారం లేపిన నేపథ్యంలో.. జూన్ 21న రీటెస్ట్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ పరీక్షకు సంబంధించిన కొన్ని ముఠాలు టెలిగ్రామ్ వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ఇటీవల దీనిపై కేంద్రం తాత్కాలిక నిషేధం విధించింది. ప్రశ్నపత్రాల లీకేజీ, తప్పుడు వార్తల వ్యాప్తిని నివారించేందుకు, మోసపూరిత నెట్‌వర్క్‌లను అరికట్టడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం తెలిపింది. జూన్ 22 వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించింది. ఈ సందర్భంగా క్రిమినల్ నెట్‌వర్క్‌లు, అతివాద ముఠాలు, సైబర్ నేరగాళ్లు ఈ యాప్‌ను దుర్వినియోగం చేస్తున్న తీరును కేంద్రం అందులో వివరించింది. గోప్యతకు సంబంధించి టెలిగ్రామ్‌లో ఉన్న అధునాతన ఫీచర్లు క్రిమినల్ నెట్‌వర్క్‌లను ఎక్కువగా ఆకర్షిస్తున్నాయని పేర్కొంది. ఇందులోని ప్రైవసీ సెట్టింగ్‌లతో యూజర్లు తమ టెలిగ్రామ్ ఐడీలు, ఫోన్ నంబర్లు వంటి గుర్తింపు వివరాలను దాచిపెట్టేందుకు వీలు లభిస్తోంది. దీనివల్ల అసలు వ్యక్తులు ఎవరో గుర్తించడం దర్యాప్తు అధికారులకు కష్టంగా మారుతోంది.

# వానాకాలం సాగుకు రైతులకు అండగా ప్రభుత్వం

ప్రభుత్వం నిర్ణయించింది. గురువారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశమైంది. ఈ సమావేశంలో ఈ మేరకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వరుసగా తొమ్మిది రోజుల పాటు రైతుల ఖాతాల్లో ప్రభుత్వం ఈ నిధులను జమ చేయనుంది. 30న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మధిరలో నిర్వహించే సభలో సీఎం రేవంత్ రెడ్డి ఈ నిధులను విడుదల చేయనున్నారు. రైతు భరోసా కింద రైతులకు ప్రభుత్వం ఏటా ఎకరానికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ పెట్టుబడి సాయాన్ని రెండు పంటల కాలాలకు ఖరీఫ్, రబీ కాలంలో విడగొట్టి, ప్రతి సీజన్‌కు ఎకరాకు రూ. 6,000 చొప్పున నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది. మరోవైపు.. 23వ ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం సంబంధిత నిధులను కేంద్రం ఈ నెల 20న విడుదల చేయనుంది. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లాలోని తారకేశ్వర్‌లో జరిగే కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను విడుదల చేయనున్నారు. దీంతో ఒక్కో రైతు ఖాతాలో రూ. 2 వేలు చొప్పున నగదు జమ కానుంది. దీంతో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు 10 రోజుల తేడాతో రైతుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నాయి. సచివాలయంలో మంత్రులతో ప్రత్యేకంగా నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై సీఎం చర్చించారు. హైదరాబాద్ మెట్రో రైలు, ధాన్యం కొనుగోళ్లు, వీబీజీ రాంజీ పథకం, కేంద్ర ప్రభుత్వ వైఖరి తదితర అంశాలపై మంత్రులతో చర్చలు జరిపారు. వానాకాలం రైతు భరోసా నిధులు విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. జూన్ 30వ తేదీన మధిరలో రైతు సమ్మేళనం పేరిట నిర్వహించే బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేస్తారని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్ల సమావేశంలో వివరించారు. ఏడు రకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మార్కెట్లో వాటికి ఉన్న డిమాండ్ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మన రాష్ట్రం నుంచి కేంద్రం తక్కువ ధాన్యం సేకరించడంపై ఈ సమావేశంలో ఆందోళన వ్యక్తమైందని పేర్కొన్నారు. మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని డిమాండ్ చేశామని తెలిపారు. కేంద్రం కనీస మద్దతు ధర ఇచ్చి కొనే ధాన్యాన్ని మాత్రమే తెలంగాణ కొనాలని నిర్ణయించామన్నారు. ఎరువుల కోటాను వెంటనే విడుదల చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

## రాయదుర్గం భూముల వేలంపై హైకోర్టు స్టే

(మొదటి పేజీ తరువాయి)

సర్వే నంబర్ 83/1లోని భూమికి ఇటీవల వేలం నిర్వహించారు. ఈ స్థలాన్ని ఎకరాకు రూ.237కోట్ల చొప్పున గౌరా వెంచర్స్ కొనుగోలు చేసింది. అయితే, ఆ భూమిలో 5 ఎకరాలు తమదేనంటూ హైకోర్టును ఎస్బీఐ బ్యాంక్ ఆశ్రయించింది. ఈ మేరకు పిటిషన్ దాఖలు చేసింది. సర్వే నెంబర్ 83/1లోని 5 ఎకరాల భూమి తిరిగి ఇప్పించాలని విజ్ఞప్తి చేసింది. దీనిపై గురువారం విచారణ చేపట్టిన ధర్మాసనం.. రాయదుర్గం భూముల వేలంపై స్టే విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఎస్‌బీఐ, టీజీఐఐసీ, గౌర వెంచర్స్‌కు నోటీసులు జారీ చేసింది. రాయదుర్గంలోని పన్మక్తలో టీజీఐఐసీ జరిపిన భూముల వేలంపై ఇటీవల ఎస్‌బీఐ హైకోర్టును ఆశ్రయించింది. ఆ భూములు తమవేనంటూ పిటిషన్ దాఖలు చేసింది. దీంతో విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం వేలంపై స్టే విధించింది. ఇటీవల జరిగిన వేలంలో అక్కడ ఎకరం రూ.237 కోట్లు పలికిన సంగతి తెలిసందే. సర్వే నం.83/1లో ఐదు ఎకరాల భూమిపై హక్కులు కోరుతూ ఎస్‌బీఐ హైకోర్టును ఆశ్రయించింది. మే 6న జారీ చేసిన వేలం నోటిఫికేషన్‌తోపాటు తదనంతరం జరిగిన భూ విక్రయాన్ని, తమ వినతిపత్రాన్ని తిరస్కరిస్తూ మే 20న జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను సవాల్ చేస్తూ ఎస్‌బీఐ రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేసింది. రాయదుర్గంలో ఎస్‌బీహెచ్‌కు 2010లో ఐదెకరాల భూమిని ప్రభుత్వం కేటాయించగా ఇందుకోసం రూ.13.33 కోట్లను చెల్లించింది. ఎస్‌బీఐలో ఎస్‌బీహెచ్ విలీనం కాగా, గతంలో ఈ స్థలంలో ఉన్న రెండు ఏటీఎంలను ఎస్‌బీఐ నిర్వహిస్తోంది. 2020లో గత ప్రభుత్వం భూకేటాయింపును రద్దు చేయగా ఎస్‌బీఐ హైకోర్టును ఆశ్రయించింది. కేటాయింపు ఉత్తర్వులను రద్దు చేస్తూ.. ఎస్‌బీఐ అభ్యర్థనను పునఃపరిశీలించాలని హైకోర్టు ఆదేశించింది. అనంతరం 2024లో ప్రస్తుత ప్రభుత్వం కూడా ఈ కేటాయింపును రద్దు చేయడంతో ఎస్‌బీఐ మరోసారి హైకోర్టును ఆశ్రయించింది.

# ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

హైదరాబాద్,జూన్18(ఆర్ఎన్ఎ): తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త చెప్పారు. ఆర్టీసీ సమ్మెలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులకు జులై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్ అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. గురువారం టీజీఎస్‌ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్, పెద్దపల్లి బస్ డిపో పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వేములవాడ, కథలాపూర్ బస్ స్టేషన్లకు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. హుజూర్‌నగర్, కోదాడ, నాగర్‌కర్నూల్ బస్ స్టేషన్లకు కూడా మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ములుగు బస్ స్టేషన్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మహాలక్ష్మి పథకంపై ప్రత్యేక అధ్యయనం చేయాలని సూచించారు. మహిళా సంఘాలకు చెందిన 553 బస్సుల పనితీరుపై మంత్రి నివేదిక కోరారు. రాష్ట్రంలో 1,050 ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణపై సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించారు.

## యూరియా యాప్ తొలగించాల్సిందే

నిజామాబాద్,జూన్18(ఆర్ఎన్ఎ): యూరియా యాప్‌ను తక్షణం తొలగించాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ జిల్లా వేల్పూర్ ఎక్స్ రోడ్డు వద్ద బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆందోళనకు దిగారు. రైతులు, గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున ఈ నిరసన కార్యక్రమానికి హాజరయ్యారు. మాజీ మంత్రి నేతృత్వంలో జాతీయ రహదారిపై నేతలంతా కలిసి బైఠాయించారు. సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతుల ఉసురు పోసుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కొత్త తరహా యూరియా పంపిణీ వ్యవస్థను తీసుకువచ్చిందని ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. దుకాణాల్లో లేని యూరియా బస్తాలు యాప్ ద్వారా ఎలా రైతులకు అందుతాయని ప్రశ్నించారు. యాప్ వల్ల గ్రామాల్లో రైతులు అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. అందుకే యూరియా యాప్ తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా 'యూరియా యాప్ పోవాలి.. రేవంత్ దిగిరావాలి' అంటూ నినాదాలు చేశారు. రైతులకు తక్షణమే యూరియా అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

## అబద్ధాలు చెప్పడం, మోసాలు చేయడం అలవాటే

అధికారం ఇచ్చిన ఐదేళ్లు వైఎస్ జగన్ ఇంట్లో నిద్రపోయారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తాము చేస్తున్న అభివృద్ధిని తన ఖాతాలో వేసుకోవాలని జగన్ కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక తట్ట మట్టి కూడా వేయలేదని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. నాడు ఒక్క ప్రాంతంలోనూ రహదారి నిర్మాణం చేపట్టలేదని, వెలిగొండ లాంటి ప్రాజెక్టు అభివృద్ధిని కూడా అడ్డుకున్నారంటూ వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేశానంటూ ప్రజలను మోసం చేశారంటూ జగన్‌పై గొట్టిపాటి విమర్శలు గుప్పించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భారీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రతి నెలా వెలిగొండ ప్రాజెక్టును పరిశీలిస్తున్నారని మంత్రి తెలిపారు. వెలిగొండ ముంపు గ్రామాల ప్రజలకు రూ.900 కోట్ల నిధులు మంజూరు చేశారని వివరించారు. రాబోయే రోజుల్లో కూటమిలోని పార్టీల నేతలు ఇంటింటికీ తిరిగి ప్రజలతో మమేకమవుతారని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి చెప్పారు.

## ప్రైవేట్ స్కూల్ ఫీజులను డిస్‌ప్లే చేయాలి

పూర్తి చేయడమే లక్ష్యమన్నారు. 430 కేజీబీవీల్లో 1.06 లక్షల మంది బాలికలకు బంక్ బెడ్స్ ఏర్పాటు చేయాలన్నారు. 53,180 బంక్ బెడ్స్ ఏర్పాటుకు తక్షణ చర్యలు చేపట్టాలని లోకేశ్ ఆదేశించారు. ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీల్లో కూడా బంక్ బెడ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 2.03 లక్షల మంది విద్యార్థులకు కిట్ల పంపిణీ చేయాలన్నారు. తెలుగు అకాడమీ పుస్తకాలు త్వరలో ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వస్తాయని లోకేశ్ వెల్లడించారు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ ద్వారా తెలుగు అకాడమీ పుస్తకాల విక్రయాలకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, హాజరు పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కర్నూలు, అనంతపురం, మార్కాపురం, అల్లూరి, పోలవరం ప్రాంతాలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల హాజరు 95 శాతానికి తగ్గకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని నాణ్యతతో, పారదర్శకంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. మ్యాథ్స్, సైన్స్, తెలుగులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. మాతృభాష తెలుగును విస్మరించొద్దని ఉపాధ్యాయులకు మంత్రి సూచనలు చేశారు. బ్రిడ్జ్ కోర్సు మెటీరియల్ సిద్ధం చేసి విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. వెనుకబడిన విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించాలని సూచించారు. హైస్కూల్ విద్యార్థులకు క్రోమ్ బుక్స్‌తో కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి లోకేశ్ ఆదేశాలు జారీ చేశారు.

## కేసీఆర్ తిరిగి పార్టీలోకి ఆహ్వానిస్తే...

కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఒక ముగిసిన అధ్యాయమని, ఆ పుస్తకాన్ని తాను ఇప్పటికే పూర్తిగా మూసేశానని ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. తన నూతన పార్టీ తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) ద్వారానే సరికొత్త చరిత్రను లిఖిస్తానని ఆమె ఉద్ఘాటించారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న కవిత, ఒకవేళ కేసీఆర్ తిరిగి పార్టీలోకి ఆహ్వానిస్తే వెళ్తారా? అన్న ప్రశ్నకు సూటిగా సమాధానమిచ్చారు. "ఖచ్చితంగా ఆ అధ్యాయం ముగిసింది. జీవితంలో కొన్నిసార్లు పేజీలు తిప్పాలి, మరికొన్నిసార్లు పుస్తకాలనే మూసివేయాలి. నేను బీఆర్ఎస్ అనే పుస్తకాన్ని ఎప్పుడో మూసివేశాను" అని ఆమె పేర్కొన్నారు. గత ఏడాది సెప్టెంబర్‌లో కవితను బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. హరీశ్ రావు, జోగినపల్లి సంతోష్ కుమార్ తదితరులు కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేసీఆర్ ప్రతిష్టకు భంగం కలిగించారని ఆమె బహిరంగంగా ఆరోపణలు చేయడంతో పార్టీ ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. ఆ తర్వాత, ఈ ఏడాది ఏప్రిల్‌లో ఆమె 'తెలంగాణ రక్షణ సేన' పేరుతో సరికొత్త రాజకీయ పార్టీని స్థాపించారు. బీఆర్ఎస్ పాలనలో తనకు అనేక చేదు అనుభవాలు ఎదురయ్యాయని, సామాజిక న్యాయం, తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు వంటి హామీలను ఆ పార్టీ నెరవేర్చలేకపోయిందని కవిత విమర్శించారు. ప్రాంతీయ భావజాలం నుంచి బీఆర్ఎస్ వైదొలగడం వల్లే ప్రజలకు దూరమైందని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీయే తమ ప్రధాన ప్రత్యర్థి అని, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు స్లీప్ మోడ్‌లోకి వెళ్లిపోయాయని ఆమె వ్యాఖ్యానించారు.ం

# 2001 -02 పూర్వ విద్యార్థుల సేవలు అభినందనీయం

## మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 5 సీసీ కెమెరాలు ఏర్పాటు

### సీసీ కెమెరాలు ప్రారంభించిన సర్పంచ్,అధికారులు,పోలీస్ శాఖ





**మునుగోడు జూన్ 18(ప్రభాత సూర్య):** మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల నిరంతర పర్యవేక్షణ మరియు విద్యార్థుల సౌకర్యార్థం 2001 - 2002 పూర్వ విద్యార్థులు అత్యంత ప్రతిష్టాత్మకంగా 5 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి గురువారం ప్రారంభించారు. హెడ్మాస్టర్ బాల ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపిడిఓ విజయభాస్కర్,సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్, ఎంఈవో మల్లేశం, ఏఎస్సై హబివుద్దీన్,గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి లతో కలిసి 2001 - 02 పూర్వ విద్యార్థులు,పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్, బొల్లు సైదులు ప్రారంభించారు.ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసుల సెక్యూరిటీ అన్నారు. చదువుకున్న పాఠశాలలో పాఠశాల అభివృద్ధికై మేమున్నామంటూ 2001 ,2002 సంవత్సరం పూర్వ విద్యార్థులు ముందుకు రావడం, పాఠశాల సౌకర్యార్థం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినదనీయం అన్నారు. ఈ పూర్వ విద్యార్థులు పాఠశాలకు అభివృద్ధికి పునాదిగా అయ్యి పలువురు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు..పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మన ఊరు మనబడి మనం చదువుకున్న పాఠశాలకు ఎంతో కొంత అభివృద్ధి చేయాలన్న సంకల్పంతోనే మేము ముందడుగు వేశామన్నారు. పాఠశాల అభివృద్ధికి మేము మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు..ఈ సందర్భంగా 2001 - 02 సంవత్సర పూర్వ విద్యార్థులను అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు..ఉపాధ్యాయులు కునూరెడ్డి సత్తిరెడ్డి, రత్నయ్య, అన్నపురెడ్డి,మహిళ ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్, బొల్లు సైదులు,భవిత పాఠశాల చైర్మన్ పందుల ఎల్లమ్మ,గాలి సైదులు,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పెరుమాళ్ళ ప్రణయ్ కుమార్,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# బాలికల సంక్షేమానికి ప్రాధాన్యం...

## ఆలేరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖి చేసిన అదనపు కలెక్టర్ భాస్కర్ రావు....



**ఆలేరు జూన్ 18 ప్రభాత సూర్య:** బాలికల విద్య, వసతి, పోషకాహారంలో ఎలాంటి రాజీ ఉండకూడదని అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు స్పష్టం చేశారు. గురువారం ఆలేరు పట్టణంలోని బాలికల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ - ఆర్‌పీఆర్‌పీ స్కూల్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల వంటశాల, డైనింగ్ హాల్, హాస్టల్ గదులు, తాగునీటి సదుపాయం, పారిశుధ్యం, తరగతి గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా చూసి, రుచి, నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలపై ఆరా తీశారు. ఆహార పదార్థాల నిల్వ, మెనూ అమలు తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులతో ముచ్చటించిన అదనపు కలెక్టర్, వారికి అందుతున్న విద్య, వసతి, భోజన సౌకర్యాల గురించి అడిగి అభిప్రాయాలు సేకరించారు. పేద, వెనుకబడిన వర్గాల బిడ్డలు ఇక్కడ చదువుకుంటున్నారు. వారి ఆరోగ్యం, భవిష్యత్తు మన చేతుల్లో ఉందని తెలిపారు. ప్రతిరోజూ పౌష్టికాహారం, శుభ్రమైన వాతావరణం తప్పనిసరి. ఏ చిన్న లోపం ఉన్నా వెంటనే సరిదిద్దాలి అని ప్రిన్సిపాల్‌కు సూచించారు. హాస్టల్ భద్రతా ఏర్పాట్లను కూడా పరిశీలించి, సీసీ కెమెరాలు, రాత్రి గస్తీ వంటి భద్రతా చర్యలు మరింత పటిష్టం చేయాలని ఆదేశించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్ అదనపు కలెక్టర్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ బి. జగన్ మోహన్, సీనియర్ అసిస్టెంట్ రవికుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటమ్మ,ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



### ఖరీఫ్ సీజన్‌కు విత్తనాలు, ఎరువులు సబ్సిడీపై అందించాలి కల్తీ విత్తనాల వ్యాపారులపై పీడీ యాక్ట్ కింద చర్యలు తీసుకోవాలి ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు అడివయ్య, ప్రధాన కార్యదర్శి కుమార్ డిమాండ్

**ఆలేరు, జూన్ 18:** ప్రబాత సూర్య..ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను సబ్సిడీపై తక్షణమే అందించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా అధ్యక్షుడు కల్లెపు అడివయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కల్తీ విత్తనాలు, ఎరువుల సరఫరాకు పాల్పడుతున్న వ్యాపారులపై, వారికి సహకరిస్తున్న అధికారులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.గురువారం ఆలేరు పట్టణంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన ఏఐకేఎంఎస్ జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం మరియు అసమర్థ విధానాల కారణంగా ఇప్పటికీ రబీ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తికాలేదని విమర్శించారు. ధాన్యం కొనుగోలు ఆలస్యం కావడంతో రైతులు తీవ్ర ఆర్థిక, మానసిక, శారీరక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.వ్యవసాయ రంగానికి వెన్నెముకైన రైతాంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. రైతులు సాగుకు సిద్ధమవుతున్న ఈ కీలక సమయంలో విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. రైతులకు నకిలీ, కల్తీ లేని నాణ్యమైన విత్తనాలు, ఎరువులను యుద్ధ ప్రాతిపదికన సరఫరా చేయడంతో పాటు సబ్సిడీ సౌకర్యాలను విస్తరించాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ శాఖ అధికారులు మార్కెట్‌పై నిరంతర పర్యవేక్షణ నిర్వహించి కల్తీ విత్తనాలు, ఎరువుల విక్రయాలను అరికట్టాలని సూచించారు. రైతులను మోసం చేసే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం ద్వారా మాత్రమే రైతాంగాన్ని రక్షించగలమని అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ జిల్లా గౌరవాధ్యక్షుడు మామిడాల సోమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఇక్కిరి సహదేవ్, మామిడాల బాల మల్లేష్, జిల్లా నాయకుడు బర్మ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలను మహిళలు, శిశువులు సద్వినియోగం చేసుకోవాలి

**మిర్యాలగూడ, జూన్ 18:- (ప్రభాత సూర్య) :** అంగన్వాడీ కేంద్రాల్లో మహిళలు, శిశువులకు పౌష్టికాహారం అందిస్తామని సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ సూపర్ వైజర్ ఎండి.నజీమాబేగం కోరారు. గురువారం పాపసులదిబ్బ అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ పి.వేణుగోపాల్ రావు ఆదేశాలతో 19 వరకు నిర్వహించే అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా గాంధీనగర్ సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. నజీమాబేగం ఈ సంవత్సరం నమోదైన అంగన్వాడీ విద్యార్థిని విద్యార్థులకు అక్షరాబ్యాసం చేయించారు. ఇంటింటికి వెళ్లి 3 సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రంలో నమోదు చేయాలని కోరుతున్నామన్నారు. పిల్లలకు ప్రైవేటు స్కూళ్లకు దీటుగా అంగన్వాడీ కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్యను ఆటపాటలతో ఇంగ్లీష్ భాషలో కూడా బోధన పాఠ్యపుస్తకాలను అందించడమే ధ్యేయంగా, పిల్లల మానసిక శారీరక అభివృద్ధిని మెరుగు పరచేందుకు ప్రతిరోజు ఉడికించిన గుడ్డు మధ్యాహ్నం ఒకపూట సంపూర్ణ భోజనం, సాయంత్రం మురుకులతో స్నాక్స్, ప్రతి నెల పిల్లల ఆరోగ్య పోషణస్థితిని గమనిస్తూ పిల్లల ఆరోగ్య పోషణస్థితిని మెరుగుపరచడానికి అదనపు ఆహారాన్ని, అంగన్వాడీ కేంద్రం పిల్లలకు యూనిఫామ్ ఫ్రీగా ఇస్తున్నట్టు, ప్రజలు అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించే ప్రతి సేవను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ తూడి అరుణ, ఉమారాణి, హెల్పర్స్ లక్ష్మీకాంత, పాఠశాల కమిటీ సభ్యులు పిచ్చమ్మ, అంగన్వాడి చిన్నారుల తల్లిదండ్రులు, వార్డు పెద్దలు, కొత్తగా నమోదైన పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## విద్యార్థుల ప్రాణాలతో చాలగాటండుతున్న విద్యాశాఖ అధికారులు-పాలకులు

### చిరుమర్తి ప్రాథమికొన్నత పాఠశాల దుస్థితి





**ప్రభాత సూర్య మాడుగుల పల్లి (జూన్ 18)ప్రతినిధి :** ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పాఠశాలలోని పిలర్స్ నేరాలు పట్టిన కూలిపోవడానికి సిదంగా వున్న పటించుకొని విద్యాశాఖ. గవర్నమెంట్ బడులంటే మరి ఇంతచులకన,మాడుగుల పల్లి మండలం చిరుమర్తి గ్రామ ప్రాధమికోన్న త పాఠశాలలో పాఠశాల ఆవరణంలో కూర్చోవాలన్నా తరగతి గదులలో కూర్చోవాలన్నా విద్యార్థులు భయభ్రాంతులవుతున్నారు 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు బోధన జరుగుతున్నా ఈ పాఠశాలలో 3రూముల పిల్లర్లు పూర్తిగా ధ్వంసమై కూలడానికి సిద్ధంగా తయారైనాయి వాటిని మరమ్మతు చేఇంచామని మా ఊరి గవర్నమెంట్ బడిని పట్టించుకునే అధికారులే లేరా అంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు విద్యాశాఖ అధికారులు వచ్చి పాఠశాలను తనిఖీ చేసి చూసుకోవలసిన అధికారులే ఏ ఒక్క రోజు కూడా గ్రామ పాఠశాల కొచ్చి తనిఖీ చేసిన దాఖలాలు లేవు గతంలో పైకప్పు పెచ్చులు ఊడి కిందపడినవి ఆ సమయంలో విద్యార్థులు అక్కడ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది ఇప్పటికైనా విద్యా శాఖ ధికారులు స్పందించి పాఠశాల గదులను పిలర్స్ ను వెంటనే రిపేరు చేయించి స్కూల్ పిల్లలకు అండగా నిలవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు

## వాల్టా చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలి...
## మాజీ వార్డు మెంబర్ పంతం కృష్ణ ...





**ఆలేరు జూన్ 18 ప్రభాత సూర్య :** ఆలేరు పట్టణంలో పెరుగుతున్న నీటి సమస్యలను పరిష్కరించాలని, తెలంగాణ వాటర్, ల్యాండ్ అండ్ ట్రీస్ యాక్ట్ - వాల్టా చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని మాజీ వార్డు మెంబర్ పంతం కృష్ణ అధికారులను కోరారు. గురువారం ఆయన ఆలేరు మున్సిపల్ కమిషనర్ కె. శ్రీనివాస్ రెడ్డి, తహశీల్దార్ వలిగొండ ఆంజనేయులు కు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పంతం కృష్ణ మాట్లాడుతూ పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా బోర్లు వేస్తున్నారు. దీనివల్ల పక్కనే ఉన్న పాత బోర్లు, బావులు ఎండిపోతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. సామాన్య ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. వాల్టా చట్టం ప్రకారం బోర్ వేయడానికి ముందు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని, 250 మీటర్ల దూరం పాటించాలని నిబంధన ఉందని గుర్తు చేశారు. అయితే వాటిని ఎవరూ పాటించడం లేదన్నారు. అధికారులు స్పందించి వాల్టా చట్టం ప్రకారం అక్రమ బోర్లపై తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీస్తేనే భవిష్యత్ తరాలకు నీరు మిగులుతుంది అని డిమాండ్ చేశారు. భూగర్భ జలాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు నియంత్రించని ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

## బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి

**మిర్యాలగూడ , జూన్18:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ పట్టణంలో ప్రైవేటు పాఠశాలలో ఫీజుల దోపిడీ అరికట్టాలని మిర్యాలగూడలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహం ఎదుట ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో విచ్చలవిడిగా విద్యా వ్యాపారం కొనసాగుతున్న ప్రభుత్వ అధికారులు వారిపై చర్యలు తీసుకోకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థికంగా ఎంతో నష్టపోతున్నారు అడ్మిషన్ల , స్కూల్ ఫీజు, పుస్తకాలు, పేరిటవేలకు వేల రూపాయలు వసూళ్లు చేస్తున్న కూడా ప్రభుత్వ ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు ఎందుకు కట్టడి చేయడం లేదో అర్థం కాని పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం పేదల పక్షాన ఆలోచన చేసి ప్రైవేటు పాఠశాలలో ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేస్తే ఎంతోమంది నిరుపేదలు మధ్యతరగతి ప్రజలు పిల్లలు ఉన్నత చదువులు చదువుకునే అవకాశం ఉన్న ప్రభుత్వం ఎందుకు స్పందించట్లేదు మిర్యాలగూడలో అత్యధికంగా విద్యాసంస్థలు ఏర్పాటు చేసుకొని వారి ఇష్టానుసారంగా ఫీజులు నిర్ణయించుకొని విద్యా వ్యాపారమే లక్ష్యంగా యాజమాన్యాలు డబ్బులు వసూళ్లు చేస్తుంటే కట్టడి చేయాల్సిన ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారు. పేద ప్రజలు మధ్యతరగతి ప్రజలు చదువుకునేందుకు వీలుగా



ప్రభుత్వం ఉండాలి కానీ పేదవానికి విద్య దక్కకుండా చేస్తున్న ప్రైవేటు యాజమాన్యాలకు మద్దతుగా ఉండకూడదన్నారు. మిర్యాలగూడలో ఫీజులు కట్టడి చేయకుంటే మాత్రం విద్యాశాఖ అధికారుల, ప్రజాప్రతినిధుల కార్యాలయాలు ముట్టడి చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాల మహానాడు విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జక్కా నాగేశ్వరరావు, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లావురి రవీందర్ నాయక్, బీసీ యువజన సంఘం జిల్లా కన్వీనర్ సిద్ధంరాజు, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సైదానాయక్, బీసీ యువజన సంఘం పట్టణ నాయకులు పట్టేటి రమేష్ పాల్గొన్నారు.




# విఓఏలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలి

## జిల్లా గౌరవ అధ్యక్షులు లక్ష్మీనారాయణ

**మిర్యాలగూడ జూన్ 18:-( ప్రభాత సూర్య):** తెలంగాణ ఐకెపి విఓఏ ఉద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఐకెపి విఓఏ ఉద్యోగుల సంఘం (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు, సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్ లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. గురువారం మిర్యాలగూడ మండల ఐకెపి విఓఏలు సిఐటియు యూనియన్ లో చేరారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి వెంకటేశ్వర్లు, మల్లు గౌతంరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి ఎం రవి నాయక్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చిలుమల దుర్గయ్య, పొడిచేటి సులోచన సిఐటియు కండువాకట్టి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు విఓఏలకు మేం అధికారంలోకి వస్తే 18 వేల కనీస వేతనాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు అమలు చేయలేదని విమర్శించారు. చాలీచాలని వేతనాలతో అర్థాకలతో విఓఏలు పనిచేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విఓలకు సంబంధంలేని బుధవారం రివ్యూ మీటింగ్స్, ఉల్లాస్ యాప్ లో పని ఆపాలని, ఆన్లైన్ పని ఆపాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. కేంద్ర ప్రభుత్వంపై కార్మిక వర్గం కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ పర్మినెంట్ ఇవ్వాలని పోరాడుతుంటే పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి దోపిడీ కోసం 4 కోడ్లకు అవకాశం ఇచ్చారని విమర్శించారు. లేబర్ కోడ్స్ రద్దు చేయాలన్నారు. లేబర్ కోడ్స్ రాష్ట్రంలో అమలు చేయమని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలన్నారు. 73 షెడ్యూల్ పరిశ్రమల్లో కార్మికుల వేతనాలు పెంపు కోసం ఇచ్చిన జీవోలు సవరించాలన్నారు. విఓఎల సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు జగడం లక్ష్మీపార్వతి, పంబాల విజయలక్ష్మి, పెండెం చంద్రకళ, పి నాగలక్ష్మి, ఎం.గోవిందమ్మ, కే చంద్రకళ, రేణుక, స్రవంతి, సువాసిని రజినిలు పాల్గొన్నారు

# ఉప కోశాధికారి నూతన భవనంలోకి మారి విధులు నిర్వహిస్తున్న సిబ్బంది





**మిర్యాలగూడ జూన్ 18:-( ప్రభాత సూర్య):** శిథిలావస్థలో ఉన్న ఉప కోశాధికారి కార్యాలయం నూతన భవవనంలోకి గురువారం ప్రవేశించి కార్యకలాపాలు ప్రారంభించారు. సుమారు 50లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన నిర్మాణ పనులు సుమారు 4 నెలల క్రితం పూర్తయ్యాయి. సూత్రప్రాయంగా పూజలు చేసుకున్నారు. ప్రారంభోత్సవానికి ఉన్నతాధికారుల గ్రీన్ సిగ్నల్ ఎదురు చూసారు. ఎంతకు ముహూర్తం నిర్ణయించపోవడంతో పాత భావనంలోనో దక్షిణ వైపు గోడకు పగుళ్ళు రావడం దక్షిణం, ఉత్తరం వైపు గోడపై రావిమొక్కలు మొలిచ్చాయి, వర్షాకాలం కావడంతో భవనం సురక్షితం కాదనే ఉద్దేశ్యంతో నూతన భవనంలోకి మారామని అధికారులు అంటున్నారు. ఉన్నతధికారుల అనుమతితోనే చేశామని సబ్ ట్రేజరీ ఆఫీసర్ ప్రమీల అన్నారు. మెరుగైన సౌకర్యాలతో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు మెరుగైన సేవలందిస్తామని వారన్నారు. నూతన భవనంలోకి ఎస్టిఓ కార్యాలయం మారడం పట్ల ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ (టాప్రా) నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నూకల జగదీష్ చంద్ర, నాయకులు పి. సత్యనారాయణరావు, వాడపల్లి రమేష్, రమణారెడ్డిలు హర్షం ప్రకటించారు. కార్యాలయ ప్రవేశ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్లు మెహ్రూన్నిసా బేగం, భువనేశ్వర్, అశోక్, జూనియర్ అసిస్టెంట్ బద్రున్నిసాబేగం అభివేష్ లు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణపై వ్యాసరచన పోటీలు



అల్లాదుర్గం.. మండల పరిధిలోని ముస్లాపూర్ పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల లో "ప్రజా పాలన ప్రగతి నివేదిక" కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ, శంకరంపేట (ఎ) రేంజ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు "పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి హిమచందన మాట్లాడుతూ అడవులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, చెట్లు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు సురక్షితమైన భవిష్యత్తును అందించవచ్చని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు శ్రేష్ట, చందన, సాత్విక్, నందిని, తదితరులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. రమేష్ గారు, ఎఫ్ ఎస్ ఓ లు శ్రీనివాస్ ,అజార్ బేగ్, రమేష్ , ఎఫ్ బి ఓ వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రగతి సింగిడి -- జనంతో మాట.. పల్లె బాట కార్యక్రమంలో భాగంగా దిలావర్ పూర్ గ్రామంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ పల్లెనిద్ర







**మిర్యాలగూడ జూన్ 18:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా చేపట్టిన ప్రగతి సింగిడి -- జనంతో మాట.. పల్లె బాట నూతన కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ దామరచర్ల మండలంలోని దిలావర్ పూర్ గ్రామపంచాయతీలో పర్యటించారు. గ్రామ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఎమ్మెల్యే బుధవారం రాత్రి గ్రామస్థులతో సమావేశమై వారి సమస్యలు, అవసరాలు, అభివృద్ధి అంశాలపై చర్చించారు. అనంతరం గ్రామంలోనే పల్లె నిద్ర చేసి ప్రజలతో మమేకమయ్యారు. గురువారం ఉదయం సంబంధిత శాఖల అధికారులతో కలిసి గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే ప్రతి వీధిలో తిరుగుతూ ప్రజలను కలుసుకుని వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో నిర్మాణం పూర్తయిన 10 ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులతో కలిసి ప్రారంభించి గృహప్రవేశం చేసారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. తమ సొంత ఇంటి కలను శ్రీకారం చేసిన ప్రజా ప్రభుత్వానికి ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జడ్పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసి ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు. ప్రతిఒక్కరు ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్థులు సమర్పించిన పలు సమస్యలు, అభ్యర్థనలను స్వీకరించిన ఎమ్మెల్యే వాటిని అత్యవసరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లడం, గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే బిఎల్ఆర్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ 2026 కార్యక్రమంలో భాగంగా పెనుకొండ పట్టణంలోని ఆల్విన్ కాలనీలో 18వ వార్డు 153వ బూత్‌లోని ఓటర్ ఇన్యుమరేషన్ ఫారాల నమోదు



**జూన్ 18 ప్రభాత సూర్య:** శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ మండలం కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఐ ఆర్ -2026 సమగ్ర ఓటర్ల సర్వే కార్యక్రమంలో భాగంగా, గురువారం ఆల్విన్ కాలనీ ,18వ వార్డులోని 152 మరియు153వ బూత్ పరిధిలోని ఓటర్లకు ఇన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేసి, తిరిగి వాటిని స్వీకరించి నమోదు చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ వో దేవేంద్ర నాయక్, వార్డు ఇన్‌చార్జి రామలింగ, స్థానిక నాయకులు రఘువీరా, అండ్రూస్, వగ్గప్పగారి హరి తదితరులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల నుంచి ఇన్యుమరేషన్ ఫారాలను సేకరించి నమోదు ప్రక్రియ చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ పట్టణ కన్వీనర్ శ్రీరాములు, నాయకులు పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రభంజన్ స్వామి తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన పౌరుడు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు చేసుకోవాలని కోరారు. కొత్తగా ఓటరుగా నమోదు కావాలనుకునే వారు ఫారం-6, ఓటరు వివరాల్లో మార్పులు లేదా సవరణల కోసం ఫారం-8, అర్హత లేని లేదా తొలగించాల్సిన పేర్ల కోసం ఫారం-7 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావడం ఎంతో అవసరమని, స్థానికంగా ఓటరుగా నమోదై ఉండటం వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు సమర్థవంతంగా ప్రజలకు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి ..

**ఆలేరు, జూన్ 18 ప్రభాత సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన అంగడి ఎల్లయ్య కుటుంబ సభ్యులను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులను కలిసి వారి బాధను పంచుకుంటూ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎల్లయ్య కుటుంబానికి తక్షణ ఉపశమనంగా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని ఉపేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. కుటుంబ పెద్దను కోల్పోయిన నేపథ్యంలో వారు ఎదుర్కొంటున్న పరిస్థితులను అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. సామాజిక బాధ్యతతో ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడం ప్రతి ప్రజాప్రతినిధి, రాజకీయ నాయకుడి బాధ్యత అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గ్రామ ప్రజలు కూడా కుటుంబానికి అండగా నిలిచి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి, కొల్లూరు గ్రామ సర్పంచ్ జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి, ఆలేరు వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, ఉప సర్పంచ్ గాజుల దశరథ్, కాంగ్రెస్ నాయకులు శివరాత్రి లక్ష్మయ్య, గాజుల అంజయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు గాజుల కరుణాకర్, బరపాటి నర్సింగరావు, కాన్రాజు కరుణాకర్‌తో పాటు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాఫీ విత్ క్యాడర్ కార్యక్రమంను నిర్వహించి, గ్రామ బెల్లాల చెరువు ప్రజలను పలకరించిన మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షురాలు పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్





**జూన్ 18 ప్రభాత సూర్య :** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం, గోరంట్ల మండలం పాలసముద్రం పంచాయతీ బెల్లాల చెరువుగ్రామంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రతి గడపకు వెళ్లి, జగనన్న ప్రభుత్వం ఉన్నప్పుడు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాడని, ఎప్పుడు ప్రజలు శ్రేయస్సు కోరే జననాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు అని ప్రతి ఒక్కరికి గుర్తు చేశారు, రైతులకు ప్రతి ఏడాది రైతు భరోసా తో పాటు పంట బీమా ఇస్తూ రైతులకు భరోసా నిలబడ్డ ఏకైక నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు, ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి రెండు సంవత్సరాలు అవుతున్న ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను తీవ్రంగా అన్యాయం చేశారని, ప్రతి ఒక్కరికి వివరిస్తున్న రాష్ట్ర మాజీ మంత్రి,శ్రీ సత్యసాయి జిల్లా వైయస్ఆర్ సీపీ అధ్యక్షురాలు మరియు పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి కె.వి.ఉషశ్రీచరణ్ గారు ఈ సందర్భంగా ఉషశ్రీ చరణ్ గారు ప్రజలకు ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, ఓటరు జాబితా సవరణలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని తమ వివరాలను సరిచూసుకోవాలని సూచించారు. ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హులైన ఓటరు తమ హక్కును పరిరక్షించుకు నేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల వైసిపి నాయకులు, వైసీపీ కార్యకర్తలు, పాలసముద్రం పంచాయతీ మరియు బెల్లాలు చెరువు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పీకేడీ ఎస్డీ శక్తి టీమ్-1, రోద్దం మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని సానిపల్లి



**జూన్ 18 ప్రభాత సూర్య:** శ్రీ సత్య సాయి జిల్లా రోద్దం మండలం సానిపల్లి జెడ్పీహెచ్ పాఠశాలలో విద్యార్థుల కోసం ఒక అవగాహన కార్యక్రమాన్ని పోక్సో చట్టం, మహిళలు మరియు పిల్లల భద్రత, మంచి స్పర్శ మరియు చెడు స్పర్శ, బాల్య వివాహాలు, మైనర్ ప్రేమ వ్యవహారాలు మరియు వాటి భవిష్యత్ జీవిత ప్రభావం, పలాయనాలు మరియు వాటి చట్టపరమైన పరిణామాలు, సైబర్ భద్రత, సోషల్ మీడియా సురక్షిత వినియోగం, మరియు 112, 181, 1098, మరియు 1930 అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్ల గురించి అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులు తమ చదువుపై దృష్టి పెట్టాలని, మంచి అలవాట్లను పాటించాలని, చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని, మరియు గంజాయి, మాదకద్రవ్యాలు, అధికంగా మొబైల్ ఫోన్ వాడకం, సోషల్ మీడియా వ్యసనం, మరియు ఆన్‌లైన్ గేమింగ్‌కు దూరంగా ఉండాలని సూచించడం జరిగింది. సైబర్ నేరాలు, నకిలీ ప్రొఫైల్స్, ఆన్‌లైన్ మోసాలు, సైబర్ బెదిరింపులు, బ్లాక్‌మెయిలింగ్, మరియు ఆన్‌లైన్‌లో అపరిచితులతో వ్యక్తిగత సమాచారం, పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు, ఫోటోలు లేదా వీడియోలను పంచుకోకపోవడం యొక్క ప్రాముఖ్యత గురించి కూడా అవగాహన కల్పించడం జరిగింది. బాలికా విద్యార్థులు ఇంట్లో, పాఠశాలకు వెళ్లే దారిలో, లేదా మరెక్కడైనా ఒంటరిగా ఉన్నప్పుడు ఎవరైనా వారితో దురుసుగా ప్రవర్తించినా లేదా లైంగిక వేధింపులకు ప్రయత్నించినా, వారు వెంటనే గట్టిగా అరిచి, సహాయం కోసం కేకలు వేసి, సురక్షితమైన ప్రదేశానికి వెళ్లి, భయం లేకుండా తమ ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు తెలియజేయాలని సలహా ఇవ్వబడింది. విద్యార్థులు బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో ఉండాలని, మరియు వారి భవిష్యత్ లక్ష్యాలను సాధించడంపై దృష్టి పెట్టాలని ప్రోత్సహించారు.

## న్యాయ సలహా సదస్సు

టింబక్టు కలెక్టివ్ ఆర్థిక సహకారంతో మహాశక్తి సహకారంతో దుర్గా శక్తి సొసైటీ అధ్యక్షురాలు లక్ష్మమ్మ ఆధ్వర్యంలో జూన్ 18 ప్రభాత సూర్య శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ మండలం వెంకటరెడ్డి పల్లి లో మహిళా చట్టాలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది ముఖ్యంగా దుర్గా శక్తి సొసైటీ పెనుగొండ సోమందపల్లి మండలాల్లో 9,499 మంది సభ్యులతో పని చేయడం జరుగుతుంది . ఈ సొసైటీ మహిళా హక్కుల కోసం కూడా పనిచేస్తుంది. ఈ సందర్భంగా బాల్యవివాహాలు,తాగుడు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి టీం అండ్ పాలకవర్గం నాటిక ద్వారా వివరించడం జరిగింది. ఈ సదస్సుకు దుర్గా శక్తి పాలకవర్గం,టీం పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో మహాశక్తి సీఈఓ రమీజా ప్రోగ్రాం అసోసియేట్ రవళి ప్రోగ్రాం మేనేజర్ గౌరీ పాల్గొనడం జరిగింది.మహిళలు 50 మంది పాల్గొనడం జరిగింది.





## ఉచిత పుస్తకాలు పంపిణీ చేసిన సర్పంచ్ శ్రీహరి

**ప్రభాత సూర్య నర్సాపూర్ జూన్18:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం గుండ్ల మాచునూర్ గ్రామంలో గల మోడల్ స్కూల్ లో గురువారం స్తానిక సర్పంచ్ శ్రీహరి విద్యార్థులకు ఉచిత పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీహరి విద్యార్థి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాల లకు ధీటుగా తీర్చి దిద్దడానికి కట్టుబడి ఉందన్నారు.ఐతే దానికి తగ్గట్టుగా ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు.మేం చదువుకునే సమయంలో సదుపాయాలు తక్కువగా ఉన్నప్పటికీ కష్టపడి చదివే వారమన్నారు.అదేవిధంగా ప్రతి విద్యార్థి చదువుతో పాటు సంస్కారం కలిగి ఉండాలని ఆయన తెలిపారు.ప్రస్తుత కాలంలో ఉద్యోగాలు సంపాదించాలంటే పోటీ పడి చదవాల్సిందేనని అన్నారు. అయితే ఇప్పుడు ఉన్న పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకొని విద్యను అభ్యసించాలని ఆయన విద్యార్థులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్వాగతం పలికిన బృందావనం స్కూల్




**సోమందేపల్లి జూన్ 18 ప్రభాత సూర్య:** శ్రీ సత్య సాయి జిల్లా సోమందేపల్లి మండలం 2026-27 నూతన బ్యాచ్ కు ఘనంగా స్వాగతం పిల్లల భవిష్యత్తు మాకుఅంజలి నగేష్ సోమందేపల్లి వేసవి సెలవులు ముగిసిన తరువాత రాష్ట్రం లో అన్ని పాఠశాలలుతెరుచుకున్నాయినూతన ఉత్సాహం తో విధార్థులు పాఠశాలలకి వెళ్లనున్నారు , ఐతే మొదటి సారి నూతన పాఠశాల ప్రారంభించి మొదటిసారి విద్యార్థులకు విద్యా బోధనలు చేయనున్నారు బృందావనం పాఠశాల యాజమాన్యం, ఈ సందర్భంగా సోమందేపల్లి మండలం కొత్తపల్లి లో గురువారం నూతన విద్యార్థులకు బృందావనం పాఠశాల కరెస్పాండెంట్ అంజలి నగేష్ విద్యార్థులకు పూలు అందించి స్వాగతం పలికారు, ఇందులో భాగంగా అంజలి నగేష్ మాట్లాడుతూ ఎన్నో ఆశలతో మా పాఠశాల కు వచ్చిన ప్రతి విద్యార్థికి మంచి చదువు అందించి, వారి తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి ప్రతి విద్యార్థికి బంగారు భవిష్యత్తు ఇవ్వడమే మా బృందావనం పాఠశాల లక్ష్యం అన్నారు, అనంతరం నూతన విద్యార్థులు, పాఠశాల సిబ్బంది కలిసి గ్రూప్ ఫోటో దిగి విద్యా బోధనలు ప్రారంభం చేసారు కరస్పండెంట్ అంజలి నగేష్

## మహిళ మెడలోని బంగారు పుస్తెల తాడు అపహరణ



**ఆలేరు, జూన్ 18 ప్రభాత సూర్య:** ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో ఓ మహిళ మెడలోని బంగారు పుస్తెల తాడును గుర్తుతెలియని వ్యక్తి అపహరించిన ఘటన కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కొల్లూరు గ్రామానికి చెందిన అంబాల జయమ్మ (44) బుధవారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో నీళ్ల బాటిల్ కోసం ఇంటి వెనుక తలుపు తెరిచింది. ఈ సమయంలో గోడ పక్కన నిలబడి ఉన్న ఓ అపరిచిత వ్యక్తిని గమనించింది. ఆమె బయటకు అడుగు పెట్టగానే ఆ వ్యక్తి ఆమె మెడలో ఉన్న సుమారు 3.5 తులాల బంగారు పుస్తెల తాడును లాక్కొని పరారయ్యాడు. ఘటనతో బాధితురాలు భయాందోళనకు గురైంది. అనంతరం ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## బీసీ కాలనీ నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కొత్త మోటార్ ఏర్పాటు చేసి ప్రారంభించిన చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్...



**ఆలేరు, జూన్ 18 ప్రభాత సూర్య:** ఆలేరు పట్టణంలోని బీసీ కాలనీలో గత కొంతకాలంగా నెలకొన్న తాగునీటి సమస్యకు మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్ చొరవతో పరిష్కారం లభించింది. కాలనీ ప్రజలు తమ ప్రాంతంలో తీవ్ర నీటి సమస్య ఎదుర్కొంటున్నట్లు ఇటీవల చైర్‌పర్సన్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు.ఈ నేపథ్యంలో బీసీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల సమీపంలో ఉన్న ఖాళీ బోరుబావిలో కొత్త మోటార్‌ను ఏర్పాటు చేయించి గురువారం ప్రారంభించారు. మోటార్ ప్రారంభం కావడంతో కాలనీవాసులకు తాగునీటి సరఫరా పునరుద్ధరించబడింది. దీంతో ఎన్నో రోజులుగా నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న స్థానిక ప్రజలకు ఉపశమనం కలిగింది.ఈ సందర్భంగా బీజన బాలమణి భాస్కర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి మున్సిపాలిటీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. తాగునీరు ప్రజల ప్రాథమిక హక్కు అని, పట్టణంలోని ప్రతి వార్డుకు నిరంతరాయంగా తాగునీటి సరఫరా అందేలా చర్యలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.కాలనీవాసులు సమస్యను వెంటనే పరిష్కరించినందుకు చైర్‌పర్సన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది సిద్ధేశ్వర్, సురేందర్, పట్టణ నాయకులు జెట్ట సిద్దులు, వస్పరి వీరసాగర్, వడ్డెమన్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చెందిన చదువుల తల్లి మహేశ్వరికి ఎన్ఆర్ఐ చేయూత



**మిర్యాలగూడ, జూన్ 18:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ పట్టణం సీతారాంపురంకు చెందిన దానవత్ మహేశ్వరికి బిటెక్ కేశవ మెమోరియల్ లో సిఎస్సి ఎఐఎంఎల్ లో ఫ్రీ సీటు సాధించింది. మహేశ్వరికి తండ్రి లేడు తల్లి కూలి పని చేసి జీవనం సాగిస్తుంటుంది తినటానికి పూట గడవని పరిస్థితి చిన్నారి హైదరాబాదులో చదవాలంటే ప్రైవేట్ హాస్టల్లో ఉండి చదవాల్సిన గడ్డు పరిస్థితిలో ఉన్నారని మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకురాగా అమెరికాలో స్థిరపడిన ఎన్ఆర్ఐ గుమ్మిత నవీన్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డితో మాట్లాడి ఆమెకు ఏప్రిల్ నెల నుండి 2026-2027 ఎకడమిక్ ఇయర్ మొత్తానికి హాస్టల్ ఖర్చులకు ప్రతినెల 5,000 రూపాయలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో కూడా గుమ్మిత నవీన్ రెడ్డి పేదలకు లాప్టాప్ వికలాంగులకు ట్రై సైకిల్ ఆటల పోటీలకు అనేక రకాలుగా మిర్యాలగూడ ప్రాంతంలో సహకారించారు. వారికి మహేశ్వరి కుటుంబ సభ్యులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి పాండంగారావు మరి కొంతమంది అభినందనలు తెలిపారు. కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయలు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి అందజేశారు.కార్యక్రమంలో చిన్నపంగ శ్రవణ్, నూకల శ్రీమంత్ రెడ్డిలు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

అల్లాదుర్గం.. బిఆర్ఎస్ విద్యార్థి విభాగం.. పిలుపుమేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడికి వెళ్తారని సమాచారంతో గురువారం మండల బిఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పల్లె గడ్డ నరసింహులు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా మూతపడ్డ ప్రభుత్వ పాఠశాలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం కారణంగా రైతులు ఇబ్బంది పడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేనియెడల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ బేతయ్య, మాజీ ఎంపిటిసి దశరథ్, నాయకులు శివరాం రాథోడ్, మోహన్ రథోడ్, పవన్, సూర్య కుమార్, లతీఫ్, రాజు తదితరులు ఉన్నారు.

## ఖజౌజీ నాయకుడిని పరామర్శించిన విరాహత్ అలీ



అల్లాదుర్గం.. ఆందోల్ నియోజకవర్గ సీనియర్ పాత్రికేయుడు, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(ఖజౌజీ) ఉమ్మడి మెదక్ జిల్లా సీనియర్ నాయకుడు భూమయ్య రెండు రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ కు గురై బోయిన్ పల్లిలోని హెకా రిహబ్ హాస్పిటల్ లో చేరారు. ఈ సమాచారాన్ని అందుకున్న యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ గురువారం ఆసుపత్రికి చేరుకొని, భూమయ్యను పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రి వైద్యులతో మాట్లాడారు. పరామర్శించిన వారిలో అల్లాదుర్గం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రఘుపతి తదితరులు ఉన్నారు.

## ఎరువుల సమతుల్య వినియోగమే అధిక దిగుబడులకు కారణం...

### హత్నూర మండలం దౌల్తాబాద్ లో రైతులకు శాస్త్రీయ పోషకాహార నిర్వహణ పై అవగాహన సదస్సు.

**ఐ కార్ఆర్మ్ - ఇఫ్కో సంయుక్తంగా నిర్వహణ**

**కేత్ బచావో అభియాన్ కు విశేష స్పందన**






**ప్రభాత సూర్య నర్సాపూర్ జూన్18:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ క్లస్టర్లో ఏర్పాటు చేసిన కేత్ బచావో అభియాన్ సదస్సుకు రైతులనుండి విశేష స్పందన లభించింది. ఈ సదస్సుకు క్లస్టర్ పరిధిలోని రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.సాగు భూముల ఆరోగ్యం క్షీణించడం ,రసాయన ఎరువులు వినియోగించడం వల్ల దిగుబడి తగ్గిపోవడం లాంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు భారత ప్రభుత్వం ఐ కార్ మరియు ఇఫ్కో సంయుక్తంగా చేపట్టిన కేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు.పొలాన్ని కాపాడితే రైతు భవిషత్తు సురక్షితమని , ఈ కార్యక్రమ ముక్య ఉద్దేశమన్నారు.ఐతే సమతుల్య ఎరువుల వినియోగం,శాస్త్రీయ పోషక నిర్వహణ ప్రాముఖ్యతను వివరించారు.వ్యవసాయంలో అధిక దిగుబడులు కోసం యూరియా, డి ఎ పి వంటి ఎరువులను విచక్షణా రహితంగా వినియోగించడం వల్ల నెల సహజ సారం దెబ్బ తింటుందని,ఫలితంగా సాగు ఖర్చులు పెరిగి దిగుబడుల నాణ్యత తగ్గుతుందని శాస్త్రవేత్తలు ఆవేదన వ్యక్తం చేశారు.దీనికి పరిష్కారంగా నెల పరీక్షల ఆధారంగా అవసరమైన మేరకు మాత్రమే ఎరువులు వినియోగించడం ,సేంద్రీయ పదార్థాల వినియోగాన్ని పెంచడం నానో ఎరువులను ప్రోత్సహించడం అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా.డి.తమ్మిరాజు,చంద్రన్న, డా. ఏ.దండ పాణి, డా. ఎల్.మురళి కృష్ణన్, డా. ఎల్ రంజిత్, డా.సురేష్ కుమార్,లక్ష్మణ్,శివ ప్రసాద్, డా.రమణ,మీనాక్షి,సుందరం, ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన గ్రాండ్ ఎంబ్రాయిడరీ మెషిన్ ఎగ్జిబిషన్ 2026 కార్యక్రమం

**రాష్ట్ర బీసీ సంక్షేమం, ఈడబ్ల్యూఎస్ సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి శ్రీమతి సవితమ్మ సూచనలు మేరకు పెనుకొండ నిర్వహించడం జరిగింది**






**పెనుకొండ జూన్ 18 ప్రభాత సూర్య :** శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ మండలం లో మహిళలు మరియు యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్ హెడ్, మల్టీ హెడ్, మగ్గం, క్యాప్ ఎంబ్రాయిడరీ మెషిన్ల పనితీరును ప్రత్యక్షంగా ప్రదర్శించారు. టీ-షర్ట్స్, యూనిఫాంలు, చీరలు, బ్లౌజులు, లంగాలు, లోగో డిజైన్లపై ఎంబ్రాయిడ ˊరీ విధానాలను వివరించి, కొత్తగా వ్యాపారం ప్రారంభిం చాలనుకునే వారికి అవసరమైన మార్గదర్శకాలను అందించారు. అలాగే మెషిన్ ఎంపిక, శిక్షణ, టెక్నికల్ సపోర్ట్, మార్కెటింగ్ అవకాశాలు, టెక్స్టైల్ రంగంలో కెరీర్ అవకాశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళలు మరియు యువత స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగడానికి ఈ రంగంలో ఉన్న అవకాశాలను వివరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ, నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఎంబ్రాయిడరీ, టెక్స్టైల్ రంగాల్లో శిక్షణ పొంది స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని మహిళలు, యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శిక్షణ నిపుణురాలు కిరణ్మయి మరియు తెదేపా పార్టీ నాయకులు మాధవనాయుడు , అశ్వర్థ నారాయణ,శ్రీరాములు, ఈశ్వర ప్రసాద్,రమణమ్మ, పరిగి సూర్య నారాయణ,చంద్రకాంతమ్మ, సుజాతమ్మ ,డ్వాక్రా రామాంజనేయులు, త్రివేంద్ర, బాబుల్ రెడ్డి, రామలింగ, రఘువీరా, గిరి, అరుణ,జనసేన శ్రీదేవి,ˉ వామలతా నరేంద్ర, బర్కత్,పులుగూర శ్రీనివాసులు, ప్రభంజన్ స్వామి,నారాయణ నాయక్, కృష్ణ మూర్తి, ఈశ్వం ˊయ్య,షౌకత్,స్టుడియో సూరి ఇక్బాల్, బోయ సోము, గోపాల్ ఎస్.ఎమ్. బాషా, మహిళా నాయకు లు, శిక్షణా మహిళలు పాల్గొన్నారు. అనంతరం శిక్షణ ఇచ్చిన నిపుణురాలు కిరణ్మయి ని మంత్రి సవితమ్మ తరుపున గౌరవిస్తూ పసుపు,కుంకుమడ చీర,గాజులు ఇచ్చి గౌరవించిన మహిళా అధ్యక్షురాలు రమణమ్మ మరియు తెలుగు మహిళలు

## యశోద మలక్ పేట హాస్పిటల్ డాక్టర్ల మరో అరుదైన చికిత్స విజయవంతం

**పేగు, కిడ్నీ సంబంధిత వ్యాధులకు అత్యవసర చికిత్స**




**నల్గొండ ప్రభాత సూర్య ని** అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే డాక్టర్ను సంప్రదించి తగిన చికిత్స చేసుకుంటే ప్రాణాప్రయం నుండి బయట పడవచ్చు అని , యశోద మలక్ పేట హాస్పిటల్ డాక్టర్లు వెంకటేష్ శ్రీపతి, ఐసీయు స్పెషలిస్ట్ కళాధన్, గుత్త శశిధర్ రెడ్డి అన్నారు. గురువారం నల్గొండలోని శాలిని హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నల్గొండ జిల్లా చిట్యాల గ్రామానికి చెందిన ఉయ్యాల నరసింహ అనే వ్యక్తికి గత పది రోజుల క్రితం కడుపులో నొప్పి రావడంతో, నల్గొండ ప్రాంతంలోని పలు హాస్పిటల్ తిరిగిన ఎటువంటి రిజల్ట్ రాకపోవడంతో, హైదరాబాదులోని మలక్పేట యశోద హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం రావడం జరిగిందని, పేషెంట్ ను,పరిశీలించిన డాక్టర్లు సమయస్ఫూర్తితో, నలుగురు డాక్టర్ల బృందంతో రోగికి అన్ని రకాల టెస్టులు నిర్వహించి, సమస్యను కనుక్కోవడం జరిగిందని, అత్యవసర పరిస్థితులలో కడుపులో పేగు వ్యాధి తీవ్రస్థాయిలో ఉండడంతో కిడ్నీ ఇన్ఫెక్షన్ దిశగా పేషంటు పరిస్థితి ఉండటంతో, అధ్యాధునిక శస్త్ర చికిత్సతో అతి తక్కువ ఖర్చులోనే పేషెంట్ కు ఆపరేషన్ చేసి, బ్రతికించడం జరిగిందని తెలిపారు. డాక్టర్ల కోఆర్డినేషన్ తోనే మలక్పేట యశోద హాస్పిటల్ కు వచ్చిన పేషెంట్ల ప్రాణాలను నిలబెడుతూ, మంచి పేరు తెచ్చుకుంటున్నామని అన్నారు. పేషెంట్లో గుర్తించిన సమస్యలు సీకం భాగంలో పేగు చీలిక, సుమారు 150 మిల్లీలీటర్ల పుల్లతో కూడిన ఇన్ఫెక్షన్ ద్రవం, సీకప్ అసెంబ్డెంటిల్ కోలాస్ ట్రాన్స్ఫర్స్ పోలీస్ ప్రాంతాలలో బహుళ గాయాలు, చస్తల చికిత్స అనంతరం రోగికి ఐసీయూలో మల్టీ ప్లీనరీ క్రిటికల్ కేర్ బృందం పర్యవేక్షణలో చికిత్స నిర్వహణ, హిష్టపథాలజీ పరీక్షల్లో పలు అంశాలు, బయాప్సీ మరియు హిస్టోపథాలజీ పరీక్షలు తీవ్రమైన ట్రాన్స్ఫర్ సైక్రోసిస్ నేక్రో ఇంస్టాల్ మేటర్, పెరిటోనాటిస్, గుర్తించామని అన్నారు. చికిత్స అనంతరం రోగిలో ఇవన్నీ పూర్తిస్థాయిలో నియంత్రకు వచ్చాయని తద్వారా పేషంట్ ఆరోగ్యంగా మన ముందు ఉన్నారని తెలిపారు. మలక్పేట యశోద హాస్పిటల్ అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎటువంటి సమస్యలు వచ్చిన యశోద మలక్పేట హాస్పిటల్ తక్కువ ఖర్చుతోనే వైద్య సదుపాయం లభిస్తుందని తెలిపారు.

## గ్రామ సర్పంచిగా యశోదమ్మ చేసిన సేవలు చిరస్మరణీయం



**తుర్కపల్లి జూన్ 18 ప్రభాతసూర్య :** గ్రామ సర్పంచ్ గా సోక్కుల యశోదమ్మ చేసిన సేవలు చిరస్మరణీయమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి మాజీ సర్పంచ్ సోక్కుల యశోదమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచిగా ఐదు సంవత్సరాల్లో గ్రామంలో అనేక సేవ కార్యక్రమాలు వేయించడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, సుస్తృత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి ,పల్లె పహాడ్ సర్పంచ్ పాంగల పవనిత బాలకృష్ణ ,సర్పంచుల ఫోరం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి, కుటుంబ సభ్యులు సోక్కుల బాల్రెడ్డి, సోక్కులపాపిరెడ్డి, సోక్కుల భాస్కర్ రెడ్డి ధర్మారం సర్పంచ్ ధరావత్ రమేష్ నాయక్ ములకలపల్లి సర్పంచ్ బానోతు బలి వీరన్న నాయక్, కొండాపురం మాజీ సర్పంచ్ సింగం వెంకటేశం,, మండలానికి చెందిన పలువురు సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## బొమ్మకల్ అంగన్వాడీ సెంటర్లో అమ్మ మాట -అంగన్వాడీ : బాట కార్యక్రమం

**ప్రభాత సూర్య మాడుగుల పల్లి (జూన్ 18)ప్రతినిధి :** మాడుగుల పల్లి మండలం దామరచర్ల సెక్టాం బొమ్మకల్ గ్రామ పంచాయతీ పరిధిలో ని అంగన్వాడీ సెంటర్ లో అమ్మ మాట -అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో ఐ సీ డి స్ సూపర్ వేజర్ నాగమణి మాట్లాడుతు తల్లీ తమ చినరులను అమ్మ మాటగా చెప్పాలని ప్రతి అంగన్వాడీ సెంటర్ లో పౌష్టిక ఆహారం అందిస్తున్నమని తెలిపారు ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్లు సరిత వెంకటమ్మ మౌనిక రత్నమ్మ చంద్రకళ పిల్లలు వారి తల్లులు పాల్గొన్నారు

## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు



**తుర్కపల్లి,జూన్ 18 ప్రభాతసూర్య :** పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా తుర్కపల్లి మండల కేంద్రంలో పట్టుకున్నట్లు ఎస్సై తగ్గియోద్దీన్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ పిడిఎస్ బియ్యాన్ని ఆలేరు పరిసర ప్రాంతాల నుండి గజ్వేల్ ,సిద్దిపేట వైపు తరలిస్తున్న సమాచార మేరకు తుర్కపల్లిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా 100 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని కేతావత్ ప్రభాస్ బానోతు శివ లు డిసిఎం వాహనంలో తరలిస్తుండగా తుర్కపల్లిలో పట్టుకొని అట్టి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు .అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలించి వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## భావిభారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు జయప్రదం చేయాలి

**బత్తిని సహదేవ్ గౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు**



**వలిగొండ జూన్ 18 (ప్రభాత సూర్య ):** భావి భారత ప్రధాని యువ నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని నేడు రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద జరిగే జన్మదిన వేడుకలను జయప్రదం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం ఆయన పత్రిక ప్రకటనలో తెలియజేస్తూ భారతదేశానికి తమ జీవితాన్ని అంకితం చేసి తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేర్చిన సోనియమ్మ కుమారుని జన్మదిన వేడుకలను ప్రతి గ్రామంలో జరుపుకొని మండల కేంద్రంలో జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పేర్కొన్నారు.



## అంగన్వాడి బాటలో బాలల భవిత... సామూహిక అక్షరాభ్యాసానికి విశేష స్పందన"

### యూనిఫాంల పంపిణీతో ఆకట్టుకున్న సర్పంచ్"



**వేములపల్లి జూన్ 18ప్రభాత సూర్య న్యూస్:** వేములపల్లి మండల అంగన్వాడి కేంద్రం-2లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చిన్నారుల విద్యాభివృద్ధి, అంగన్వాడి సేవలపై అవగాహన కల్పించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పరిమి రజిని, సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్ పాల్గొని తల్లిదండ్రులకు సూచనలు చేశారు.మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని, ఆటలు--పాటల ద్వారా నాణ్యమైన ప్రాథమిక విద్యతో పాటు పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యా సామగ్రి అందుబాటులో ఉందని వివరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్ ఆధ్వర్యంలో చిన్నారులకు రెండు జతల యూనిఫాంలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లయ్య, వార్డు సభ్యుడు సుధీర్, ఉపాధ్యాయురాలు పద్మజ, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, =దీూఖ వైద్యుడు నితిన్, ఏఎన్ఎంలు, అంగన్వాడి సిబ్బంది, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి, లింగస్వామి






**సంస్థాన్ నారాయణపురం, జూన్ 18(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన వర్ధశీ సాయిలు కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా వారి నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ప్రారంభించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సూరపల్లి వెంకటేష్, బల్గురి శివ, పందుల యాదగిరి గౌడ్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గునిగంటి రాజు గౌడ్, బద్దుల మురళి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి నగర్ ఫిర్యాదుకు.. జగద్గిరిగుట్ట ఫొటోనా?

### నిజాంపేట్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది లీలలు!



| | |
|---|---|
| ID | 1006265916043 |
| Type | Encroachment of Roads |
| Landmark | 276-Pragathi Nagar, Nizampet, Qutbullapur |
| Mobile No | [redacted] |
| Time | 10-JUN-2026 20:27:41 |
| Status | Open |
| Posted by | [redacted] |
| Remarks | Illegal car shed on road |
| Assigned to | E. SRINIVASU,ACP() •••••• 7527 |

**నిజాంపేట్, జూన్ 18 (ప్రభాత సూర్య):** ప్రభుత్వ గ్రీవెన్స్ యాప్లను నిజాంపేట్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది తప్పుదోవ పట్టిస్తున్నారు. ప్రగతి నగర్లో జరిగిన రోడ్డు ఆక్రమణపై వచ్చిన ఫిర్యాదుకు, ఎక్కడో ఉన్న జగద్గిరిగుట్ట ఫొటోను అప్లోడ్ చేసి చేతులు దులుపుకున్న వ్యవహారం గురువారం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. ప్రగతి నగర్ పరిధిలో రోడ్డుపై అక్రమంగా నిర్మించిన కార్ పార్కింగ్ షెడ్పై ఈ నెల 10న ఓ పౌరుడు గ్రీవెన్స్ యాప్లో ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరపాల్సిన సిబ్బంది, ఆ లొకేషన్కు వెళ్లకుండానే జగద్గిరిగుట్ట ప్రాంతానికి చెందిన ఓ తప్పుడు ఫొటోను గురువారం రాత్రి యాప్లో పెట్టారు. సమస్యను పరిష్కరించకుండా ఉన్నతాధికారులను మోసం చేస్తున్న సదరు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, రోడ్డుపై ఉన్న అక్రమ షెడ్డును తక్షణమే తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మలు మందనపల్లి, కందిగడ్డ తండ గ్రామ కాంగ్రెస్ కమిటీలకు నూతన అధ్యక్షుల ఎన్నిక





**ఆలేరు, జూన్ 18: ప్రభాత సూర్య:** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయిలో కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని, పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు లభిస్తుందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఏఐసీసీ, టీపీసీసీ, డీసీసీ అధ్యక్షుల సూచనలతో పాటు ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యుడు బీర్ల అయిలయ్య ఆదేశాల మేరకు ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంధమల్ల అశోక్ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ కమిటీల పునర్వ్యవస్థీకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మందనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా పూర్మా భాస్కర్, ఉపాధ్యక్షుడిగా దత్తరపు నరేష్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే కందిగడ్డ తండ గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా మలోతు వెంకటేష్ నాయక్ను ఏకగ్రీవంగా నియమించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నాయకత్వంలో ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని గ్రామ స్థాయిలో మరింత పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలేరు కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు కట్టేకొమ్ముల సాగర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆరే ప్రశాంత్, మండల నాయకులు దూసరి మురళి, కంతి నాగరాజు, బుగ్గ నవీన్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరు సురేష్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు నోముల వెంకటేష్, సర్పంచ్ సిరుమర్తి రేణుక నరసయ్య, వార్డు సభ్యులు ఉట్కూరి అంజయ్య, కడకంచ రాజు, కడకంచి కృష్ణ, కుర్రి సాయి, అన్నం పెద్ద సిద్ధులు, చీకటి వెంకన్న, మేర నర్సింలు, ద్యాగల్ శ్రీకాంత్ స్వామి, కుర్రి నరేందర్, వారాల గణేష్, వెంకటేష్, జంగా జాన్, భేటి ప్రభాకర్తో పాటు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

### విద్య రంగంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ నిలపాల్లన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ,

### నేటి విద్యార్థులే, రేపటి భారత నిర్మాణ శిల్పులు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి





**ప్రభాత సూర్య జూన్ 18 తలకొండ పల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ, తలకొండ పల్లి మండలం ఖానాపూర్ లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి క్షుణ్ణంగా పరిశీలించారు.భవిష్యత్ తరాలకు ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే రాష్ట్ర ప్రభుత్వ మహత్తర సంకల్పానికి ప్రతీకగా రూపుదిద్దుకుంటున్న ఈ విద్యా ప్రాంగణం నిర్మాణ పురోగతిని ఆయన స్వయంగా సందర్శించి సమీక్షించారు. సైట్ ఇంజనీర్లు, సంబంధిత శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో కలిసి మొత్తం ప్రాజెక్టు ప్రాంతాన్ని విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే, పాఠశాల భవనాలు, అత్యాధునిక తరగతి గదులు, విద్యార్థుల హాస్టళ్లు, సైన్స్ మరియు కంప్యూటర్ ల్యాబ్లు, క్రీడా మైదానాలు, డైనింగ్ హాల్స్, తాగునీటి సౌకర్యాలు, పారిశుధ్య వ్యవస్థల తదితర అన్ని నిర్మాణ పనులను లే అవుట్ చిత్రంలో అంచనా వేస్తూ నిశితంగా పరిశీలించారు. ప్రతి పనికి సంబంధించిన సాంకేతిక వివరాలను తెలుసుకుంటూ, నిర్మాణ నాణ్యత, భద్రతా ప్రమాణాలు మరియు పనుల వేగంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ ప్రాజెక్టు కేవలం ఒక పాఠశాల నిర్మాణం మాత్రమే కాదని, గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే మహత్తర విద్యా యజ్ఞమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డి. కలల ప్రాజెక్టుగా రూపొందుతున్న ఈ విద్యాసంస్థ విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాల విద్యతో పాటు ఆధునిక వసతులు, సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన అన్ని అవకాశాలను కల్పించనుందని తెలిపారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, ప్రతి నిర్మాణం దీర్ఘకాలికంగా నిలిచేలా అత్యుత్తమ ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిర్ణయించిన గడువుకంటే ముందుగానే పనులు పూర్తి చేసే దిశగా కృషి చేయాలని, ఎక్కడైనా జాప్యం లేదా సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించి నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఖానాపూర్లో నిర్మితమవుతున్న ఈ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవిష్యత్తులో రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన విద్యా కేంద్రంగా నిలవడంతో పాటు వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపే జ్ఞాన మందిరంగా అవతరించనుందని ఎమ్మెల్యేఆశాభావం వ్యక్తం చేశారు. విద్యా రంగంలో తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలబెట్టే దిశగా ప్రభుత్వం చేపడుతున్న ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన సూచించారు. పర్యటన ముగింపులో నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి, నాణ్యతలో రాజీ లేకుండా, పారదర్శకతతో నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని అధికారులను అప్రమత్తం చేసిన ఎమ్మెల్యే "నేటి విద్యార్థులే రేపటి భారత నిర్మాణ శిల్పులు" అని పేర్కొంటూ ఈ ప్రాజెక్టు విజయవంతం కావడం ద్వారా ప్రాంత విద్యా అభివృద్ధిలో ఒక నూతన అధ్యాయం ప్రారంభమవుతుందని అన్నారు.

### యరగశీడ్లపల్లి గ్రామంలో నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో

# మర్రిగూడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్



మర్రిగూడ మండలం లో భాగంగా మునుగోడు నియోజకవర్గంలో గౌరవ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మర్రిగూడ మండలం యరగశీడ్లపల్లి గ్రామంలో నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో మర్రిగూడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ మండలం నాయకులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని ప్రారంభోత్సవాలు చేయడం జరిగింది..... ఈ సందర్భంగా లబ్దిదారులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాల్లోపాల్గొని ఆత్మీయ కానుకలను అందించి శుభాకాంక్షలు తెలిపాను..... సొంతింటి కల నేరవేరిన సందర్భంగా లబ్దిదారుల కళ్లలో చూసిన ఆనందం ఎప్పటికీ మరిచిపోలేనిది.మర్రిగూడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా మేము గర్వపడుతున్నా.....ఎంతో మంది నిరుపేదలు కొన్ని ఏండ్లుగా సొంత గూడు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు....అందుకే ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదల ఆత్మగౌరవానికి చిహ్నమైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.... మొదటి విడత నాలుగున్నర లక్షల ఇండ్లను మంజూరు చేసి పేదల బతుకులలో వెలుగులు నింపింది... మర్రిగూడ మండలంలో మొదటి విడతలో 540 ఇండ్లను మంజూరు చేసింది...యరగశీడ్లపల్లి గ్రామంలో 39 ఇండ్లను మంజూరు చేయడం జరిగింది.... ఈ ఇండ్లకు అంచనా ఒక్కక్కరికి 5 లక్షల చొప్పున 2 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది.. పేదలేవరూ ఇక ఇల్లు లేదని బాధపడకూడదనే సంకల్పంతో మళ్ళీ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 2 వేల ఇండ్ల చొప్పున రెండో విడత మంజూరు అతి త్వరలో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుంది ...... అర్హులైన పేదలందరికి విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు కట్టించి పూరి గుడిసెలులేని గ్రామంగా యరగాండ్లపల్లి గ్రామాన్ని తెలంగాణ రాష్టంలో ఆదర్శం గ్రామముగా నిలుపుతాం.....అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రజాప్రభుత్వ లక్ష్యం....... అనంతరం మర్రిగూడ మండల కేంద్రంలో యరగశీడ్లపల్లి గ్రామంలో 39మందికి రూ.5 లక్షల ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగింది... అందులో కొంత మంది..కొత్తగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు ఈ రోజు ప్రారంభించడం జరిగింది......ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాడెం వెంకటయ్య, మార్కెట్ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్,కాకుళవరం కరణ్ కుమార్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు కురంపల్లి జంగయ్య,బొమ్మిడి దర్శన్,సిలువేరు యాదయ్య,బచ్చనగోని వెంకన్న,మాజీ ఎంపిటిసి అందుగుల ముత్యాలు,వళ్ళంల శ్రీనివాస్ (గాంధీ ),గ్యార వెంకటేష్, అనిమల్ల లక్ష్మయ్య,గండు అగ్గిరాములు,మాడెం శంకర్, దండేటికార్ నాగార్జున,తదితరులు పాల్గొన్నారు......



# క్యాతనపల్లి మున్సిపాలిటీకి కరెంటు కష్టాలు

**తరచూ విద్యుత్ అంతరాయాలతో ప్రజలకు ఇబ్బందులు --**
**సమస్య పరిష్కారానికి అధికారుల తక్షణ చర్యలు అవసరం**

**రామకృష్ణాపూర్,జూన్ 18 ప్రభాత సూర్య :** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీలలో గత కొంతకాలంగా తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా రాత్రి వేళల్లో కరెంటు కోతలు ఎక్కువగా ఉండటంతో చిన్నపిల్లలు,వృద్ధులు, విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.విద్యుత్ అంతరాయాల కారణంగా తాగునీటి సరఫరా, గృహ అవసరాలు,వ్యాపార కార్యకలాపాలు సైతం ప్రభావితమవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వేసవి వేడిమి కొనసాగుతున్న నేపథ్యంలో గంటల తరబడి విద్యుత్ లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి విద్యుత్ సరఫరాలో నెలకొన్న సమస్యలను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు వెంటనే చర్యలు చేపట్టి నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# త్రివేణివనం- ఎకో పార్కును వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి

## పచ్చదనం, పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జూన్ 18 :** జహీరాబాద్ పట్టణ శివారులో జాతీయ రహదారి పక్కన అటవీ శాఖ ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న త్రివేణివనం- ఫారెస్ట్ ఎకో పార్కును రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం హైద్రాబాద్ నుండి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ మాట్లాడుతూ పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పచ్చని వాతావరణం నెలకొల్పాలనే లక్ష్యంతో వనమహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 11 ఎకో పార్కులను ముఖ్యమంత్రి వర్చువల్‌గా ప్రారంభించడం సంతోషకరమన్నారు. జహీరాబాద్ ప్రాంతం నిమ్జ్ ద్వారా పారిశ్రామిక స్మార్ట్ సిటీగా రూపుదిద్దు కుంటోందని, భారీ పరిశ్రమలు రావడంతో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. జాతీయ రహదారి పక్కనే 208 ఎకరాల విస్తీర్ణంలో త్రివేణివనం అటవీ ఎకో పార్కును అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్కులో ఉన్న అన్ని సౌకర్యాలు త్రివేణివనంలో కల్పించినునట్లు చెప్పారు.టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి



మాట్లాడుతూ ప్రకృతిని పరిరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చన్నారు. మానవాళికి ప్రాణవాయువును అందించే చెట్లు, అడవులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ చెట్లను నాటి వాటిని సంరక్షించే అలవాటు చేసుకోవాలని కోరారు.జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జాతీయ రహదారి పక్కనే ఉన్న త్రివేణివనం- ఫారెస్ట్ ఎకో పార్కు ఎంతో ఆకర్షణీయంగా అభివృద్ధి చేయబడిందన్నారు. పార్కులో సైక్లింగ్ వంటి ప్రత్యేక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు అధిక సంఖ్యలో సందర్శించి పార్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇదే స్ఫూర్తితో వనమహోత్సవంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు.జహీరాబాద్ శాసన సభ్యులు మాణిక్‌రావు మాట్లాడుతూ త్రివేణివనం జహీరాబాద్ ప్రజలకు గొప్ప వరమని అన్నారు. మనిషి జీవితంలో చెట్లతో విడదీయరాని అనుబంధం ఉందని, చెట్లు ఉంటేనే మానవ మనుగడ సుసంపన్నంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి దానిని సంరక్షించాలని కోరారు.అనంతరం అతిథులు అటవీ శాఖ రూపొందించిన వనమహోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. పిమ్మట సఫారీ వాహనంలో ఎకో పార్కును సందర్శించి వివిధ సౌకర్యాలను పరిశీలించడంతో పాటు మొక్కలు నాటారు. అనంతరం జెండా ఊపి సైక్లింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, మున్సిపల్ చైర్మన్ యూనిస్, ఉజ్వల్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, జిల్లా అటవీ అధికారి ప్రసాద్ రెడ్డి, నిమ్జ్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్, అటవీ శాఖ అధికారులు, పోలీసు అధికారులు, మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిపై సమాధానం చెప్పలేక వ్యక్తిగత దూషణలా?

**సంక్షేమ హాస్టళ్ల టెండర్లలో భారీ అవినీతి జరిగిందన్న కొప్పుల ఈశ్వర్**

**నియోజకవర్గంలో ఇసుక రీచ్‌లు మాయపైపోతున్నాయని ఆరోపణ**

**చిత్తశుద్ధి ఉంటే తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్**

తెలంగాణ రాజకీయాల్లో, ముఖ్యంగా జగిత్యాల-ధర్మపురి పొలిటికల్ సర్కిల్స్‌లో హీట్ ఒక్కసారిగా పెరిగింది. కాంగ్రెస్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను టార్గెట్ చేస్తూ బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తమపై వస్తున్న అవినీతి ఆరోపణలకు సమాధానం చెప్పలేక, లక్ష్మణ్ వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారంటూ మండిపడ్డారు.ధర్మపురి నియోజకవర్గంలో ధాన్యం కొనుగోళ్లు, ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల టెండర్లలో భారీ ఎత్తున అవినీతి జరిగిందని కొప్పుల ఈశ్వర్ నేరుగా ఆరోపించారు. వీటితో పాటు నియోజకవర్గ పరిధిలోని ఇసుక రీచ్‌లు మాయమైపోతున్నాయన్నది పచ్చి నిజం కాదా అంటూ ఆయన నిలదీశారు. ప్రజా సమస్యలను, ఈ అవినీతి లెక్కలను పక్కదారి పట్టించడానికి మంత్రి లక్ష్మణ్ కుల రాజకీయం చేస్తున్నారని కొప్పుల మండిపడ్డారు. బీఆర్ఎస్ కీలక నేత హరీశ్‌రావును ఉద్దేశించి 'దొర' అంటూ కులాన్ని ప్రస్తావిస్తూ మాట్లాడటం ఏ రకమైన రాజకీయ సంస్కృతి? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు నిజంగానే అవినీతిపై మాట్లాడే ధైర్యం, చిత్తశుద్ధి ఉంటే తక్షణమే తన మంత్రి పదవికి రాజీనామా చేసి ప్రజల ముందుకు రావాలని కొప్పుల ఈశ్వర్ ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. అయితే మంత్రి పదవిని వదులుకోవడం అంత సులభం కాదని.. ఎన్నో కష్టాలు పడి, ఎన్నో ప్రయత్నాల తర్వాత ఈసారి ఎమ్మెల్యేగా గెలిచిన లక్ష్మణ్‌కు రాజీనామా చేసేంత ధైర్యం అస్సలు లేదంటూ ఎద్దేవా చేశారు.

# న్యాయమూర్తుల నియామకాలు.. తెరపైకి మళ్లీ స్థానికత అంశం

**హైకోర్టు జడ్జీల నియామకాల్లో స్థానికులకే అవకాశం ఇవ్వాలని డిమాండ్**

**హైకోర్టు వద్ద ధర్నా చేపట్టిన తెలంగాణ న్యాయవాదులు**

**స్థానికేతరుల పేర్లను పరిశీలించవద్దంటూ ఏకగ్రీవ తీర్మానం**

**ఏపీకి చెందిన న్యాయవాదుల పేర్లు పరిశీలనలో ఉన్నాయని ఆందోళన**

తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తుల నియామకాల్లో స్థానిక న్యాయవాదులకే ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ (౧౯౫౨౫ూ) నిరసన చేపట్టింది. ఇందులో భాగంగా బుధవారం హైకోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు ధర్నా నిర్వహించారు. న్యాయమూర్తుల పోస్టుల కోసం స్థానికేతరుల పేర్లను పరిశీలించడాన్ని నిరసిస్తూ ఈ ఆందోళన చేపట్టారు. గత నెల 15న జరిగిన అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు న్యాయవాదులు వెల్లడించారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో, భవిష్యత్తులో చేపట్టే న్యాయమూర్తుల నియామకాలకు కేవలం తెలంగాణకు చెందిన వారి పేర్లనే సిఫార్సు చేయాలని సుప్రీంకోర్టు, హైకోర్టు కొలీజియంలను కోరారు. ఈ అంశంపై కేంద్ర న్యాయశాఖ మంత్రి, తెలంగాణ ముఖ్యమంత్రి, గవర్నర్ వంటి రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్నవారికి వినతిపత్రాలు సమర్పించాలని నిర్ణయించినట్లు తెలిపారు.న్యాయమూర్తుల నియామకం కోసం పరిశీలిస్తున్న జాబితాలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన న్యాయవాదుల పేర్లు ఉన్నాయనే సమాచారంతో ఈ నిరసన వెల్లువెత్తింది. సామాజిక న్యాయం పాటించాలన్నా, ప్రాంతీయ ప్రాతినిధ్యం కల్పించాలన్నా తెలంగాణ మూలాలు ఉన్నవారినే న్యాయమూర్తులుగా నియమించాలని వారు వాదిస్తున్నారు. రాష్ట్ర విభజన జరిగినప్పటి నుంచి ఈ డిమాండ్ పలుమార్లు తెరపైకి వస్తున్న విషయం తెలిసిందే.

# సమాజానికి ఉప్పల వెంకటేష్ అందిస్తున్న సేవలు అభినందనీయమైనవి

**తలకొండపల్లిలో ఉప్పల బాలికల ఆశ్రమ పాఠశాల ప్రారంభోత్సవం**

**ఉప్పల ఆశ్రమ పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి,**

**మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,**





**ప్రభాత సూర్య జూన్ 18 తలకొండ పల్లి :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో మాజీ జడ్పీటీసి మరియు మిషన్ భగీరథ రాష్ట మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఏర్పాటు చేసిన ఉప్పల బాలికల ఆశ్రమ పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, మాజీ మంత్రి, లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్,శేషారెడ్డి తదితరులు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ...బాలికల విద్యాభివృద్ధికి ఇటువంటి విద్యాసంస్థలు ఎంతో దోహదపడతాయని విద్యా,సామాజిక రంగాల్లో ఆయన చేస్తున్న కృషి సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు.ఉప్పల వెంకటేష్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను నాయకులు ప్రశంసించారు.ముఖ్యంగా బాలికల విద్యాభివృద్ధి కోసం ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.ఉప్పల వెంకటేష్ భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ మంత్రి వర్యులు శ్రీనివాస్ గౌడ్,లక్ష్మా రెడ్డి,కల్వకుర్తి మాజీ మున్సిపాలిటీ చైర్మన్ యడ్మ సత్యం,,కాకినాడ ఎమ్మెల్యే శేషరెడ్డి,ఆమనగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ పాపి శెట్టి, రాము =ం బ్రదర్ అధినేత రాజమౌళి,ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ఆమ్రవాది లక్ష్మీనారాయణ,తెలంగాణ రాష్ట్ర అవోప అధ్యక్షుడు మలిపెద్ది శంకర్, డాక్టర్ టివి శ్రీనివాస్,ఆమనగల్ పీఏసీఎస్ చైర్మన్ గంప వేంకటేశ్, ఆ,కల్వకుర్తి నియోజకవర్గ మాజీ జెడ్పిటిసిలు,ఎంపీపీలు,అయా గ్రామాల సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసిలు,మాజీ సర్పంచ్‌లు వివిధ పార్టీల నాయకులు గ్రామాల నాయకులు తదితరులు ఉన్నారు.

# తెలంగాణలో ఆగని వడగాల్పులు.. జూన్ 20 తర్వాతే రుతుపవనాల విస్తరణ

**తెలంగాణలో జూన్ 20 వరకు కొనసాగనున్న పొడి వాతావరణం**

**ఉత్తర, తూర్పు జిల్లాలకు మూడు రోజుల పాటు వడగాల్పుల హెచ్చరిక**

**సూర్యాపేట జిల్లా మోతేలో 43.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు**

తెలంగాణ రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించినప్పటికీ, ఎండల తీవ్రత నుంచి ప్రజలకు ఇప్పుడిప్పుడే ఉపశమనం లభించే సూచనలు కనిపించడం లేదు. జూన్ 20వ తేదీ వరకు రాష్ట్రంలోని మెజారిటీ ప్రాంతాల్లో పొడి వాతావరణమే నెలకొంటుందని, రానున్న మూడు రోజుల పాటు ఉత్తర, తూర్పు జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. భారత వాతావరణ శాఖ విడుదల చేసిన తాజా నివేదికల ఆధారంగా ఈ హెచ్చరికలు జారీ అయ్యాయి. బుధవారం ఆదిలాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో వడగాల్పులు నమోదయ్యాయి. ఈ క్రమంలో జూన్ 17, 18, 19 తేదీల్లో ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ ప్రకటించింది. గడిచిన 24 గంటల్లో సూర్యాపేట జిల్లా మోతేలో అత్యధికంగా 43.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, ఖమ్మం జిల్లా ఏడుపాలెంలో 43.5 డిగ్రీలు, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్‌లో 43.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.